

ప్రజాజ్యోతి

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

సోమవారం 19-1-2026 | పేజీలు: 16



# కేస్లాపూర్‌లో వైభవంగా ప్రారంభమైన నాగోబా జాతర

- శాస్త్రోక్తంగా అర్ధ రాత్రి మహా పూజ నిర్వహించిన మెస్త్రం వంశీయులు
- జాతరను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజార్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు పటేల్, అనిల్ జాదవ్
- నాగోబా దేవతకు హారతి ఇచ్చి మొక్కులు చెల్లించుకున్న ప్రముఖులు







13లో





# ప్రభుత్వ ఉద్యోగిని బెదిరించి అక్రమంగా డబ్బులు వసూలు

- ఘటనపై కేసు నమోదు 4 గురి అరెస్ట్, ఇద్దరి పరారీ
- బోథ్ సీఐ డి. గురుస్వామి
- బాధితున్ని బెదిరించి 60వేలు వసూలు
- ఘటనలో ఆరుగురుపై కేసు నమోదు
- మొదట ముగ్గురిపై కేసు నమో దు కాగా, విచారణలో మరో ముగ్గురి హస్తం
- ప్రభుత్వ ఉద్యోగిని బెదిరించి డబ్బులు వసూలు చేసిన కేసు లో ఆరుగురు రిపోర్టర్ల పై కేసు నమోదు

12లో

# అరైవ్ అలైవ్

రోడ్డు భద్రతే లక్ష్యంగా కొనసాగుతున్న కార్యక్రమం

ప్రమాదకర ప్రాంతాల అవగాహన దినం

బ్లాక్ స్పాట్స్ ప్రమాద ప్రాంతాల్లో బాధిత కుటుంబాలు, ప్రయాణికులతో సమావేశాలు

రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తే ప్రాణాలు సురక్షితం

జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

8లో



# సింగరేణి సంస్థకు పూర్తి స్థాయి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్‌ను తక్షణమే నియమించాలి

- సింగరేణి భవిష్యత్తు, కార్మిక సమస్యలపై ఆలోచనలు చేయాలి
- కోల్ బెల్ట్‌కు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులతో త్వరలో సమావేశం
- తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ , ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్

**మంచిర్యాల, 18, జనవరి ( ప్రజా జ్యోతి ):** సింగరేణి సంస్థకు పూర్తి స్థాయి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్‌ను తక్షణమే నియమించాలని, సింగరేణి భవిష్యత్తు, కార్మిక సమస్యలపై ఆలోచనలు చేయాలని తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ డిమాండ్ చేశారు. సింగరేణి భవిష్యత్తు, కార్మిక సమస్యలపై మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ లో ఆదివారం శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావ్ అధ్యక్షతన జరిగిన ఐఎన్‌టీయూసీ విస్తృత స్థాయి సమీక్ష సమావేశం కు - ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ , ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ బి .జనక్ ప్రసాద్ పాల్గొన్నారు .సింగరేణి సంస్థ భవిష్యత్తు పరిరక్షణతో పాటు కార్మికుల దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కార లక్ష్యంగా ఐఎన్‌టీయూసీ కేంద్ర నాయకులు, ఏరియా సెక్రటరీలతో విస్తృత స్థాయి సమీక్ష సమావేశంను నిర్వహించారు .ఈ సమావేశానికి ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై, సింగరేణి సంస్థ భవిష్యత్తు, యూనియన్ బలోపేతం , కార్మిక సమస్యల పరిష్కారంపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, గత కార్యాచరణలో భాగంగా కోల్ బెల్ట్‌కు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులతో కలిసి ఈ నెల 13 న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సంబంధిత మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉన్నతాధికారులతో హైదరాబాద్ సచివాలయంలో నిర్వహించాల్సిన సింగరేణి రివ్యూ సమావేశం అనివార్య కారణాల వల్ల వాయిదా పడిందని తెలిపారు. ఆ సమావేశాన్ని అత్యంత త్వరలోనే నిర్వహించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. నేటి ఈ సమావేశంలో ప్రధానంగా పలు అంశాలపై చర్చించారు. వివరాల ప్రకారం సింగరేణి అధికారులకు పీఆర్పీని వెంటనే చెల్లించాలని, మణుగూరు డీప్ మోస్ట్ ఎక్స్‌టెన్షన్ ఓపెన్‌కాస్ట్, కోయగూడెం తదితర తెలంగాణ ప్రాంత బొగ్గు గనుల ప్రాజెక్టులను సింగరేణికే బేషరతుగా కేటాయించాలని, సింగరేణి కార్మికుల చిరకాల స్వప్నమైన సొంతింటి పథకం మరియు రూ.25 లక్షల వడ్డీలేని రుణాన్ని వెంటనే అమలు చేయాలని, కార్మికులు చెల్లిస్తున్న ఆదాయ పన్నును కోల్ ఇండియా సంస్థలో అమలులో ఉన్న విధానాన్ని అనుసరించి తిరిగి



చెల్లించాలన్నారు . అలాగే మారు పేర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని, ప్రతి నెల కార్పొరేట్ మెడికల్ బోర్డు నిర్వహించి 95 శాతం మెడికల్ ఇన్వాల్యుయేషన్ అమలు చేయాలని, మూడు రీజియన్లలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఏర్పాటు చేయాలని, హైదరాబాద్‌లో తక్షణమే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేసి వైద్య సదుపాయాలు మెరుగుపరచాలని కోరారు . కొత్త గనుల ఏర్పాటు ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, కార్మికుల డ్రెస్ కోడ్ విధానంలో నగదు చెల్లింపు విధానాన్ని అమలు చేయాలని, మైనింగ్, టెక్నికల్, ఈపీ , ఎస్ డి ఎల్ ఆపరేటర్లు, మెడికల్ తదితర విభాగాల ఉద్యోగుల ప్రమోషన్ పాలసీని పునఃపరిశీలించి న్యాయం చేయాలని, సింగరేణిలో పనిచేస్తున్న సుమారు 35 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు మెరుగైన వేతనాలు చెల్లించి, వారికి విద్య, వైద్యం, గృహ సౌకర్యాలు కల్పించాలన్నారు. సిపిఆర్‌ఎంఎస్ వైద్య కార్డు పరిమితిని 8 లక్షల నుంచి 15 లక్షలకు పెంచి రిటైర్డ్ కార్మికులకు న్యాయం చేయాలన్నారు. ఈ సమస్యలతో పాటు సింగరేణి భవిష్యత్తు పరిరక్షణ, అభివృద్ధి లక్ష్యాలు మరియు ఐఎన్‌టీయూసీ యూనియన్ బలోపేతంపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. కార్మికుల హక్కుల సాధన కోసం ఐఎన్‌టీయూసీ ఎల్లవేళలా ముందుండి పోరాడుతుందని జనక్ ప్రసాద్ తెలిపారు. త్వరలోనే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , సంబంధిత మంత్రులు, ప్రభుత్వ అధికారులతో సింగరేణిపై సమీక్ష సమావేశం నిర్వహించేందుకు ప్రయత్నిస్తామని మరో సారి అయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఐఎన్‌టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కంపెల్లి సమ్మయ్య, జనరల్ సెక్రటరీలు, రవీందర్ రెడ్డి, జీవన్ జోయెల్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్, నాయకులు తిరుపతి రాజు, భీంరావ్, మనోజ్, చందు, పేరం రమేష్, రాపర్తి శ్రీనివాస్, శీలం చిన్నయ్య, సత్యనారాయణ, మహేష్ మరియు ఇతర కేంద్ర నాయకులు ఏరియా సెక్రటరీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించనున్న బహుజన్ సమాజ్ పార్టీ

**మంచిర్యాల, 18, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా లోని బెల్లంపల్లి, క్యాతన్ పల్లి, చెన్నూర్, లక్షెట్టిపేట్ మున్సిపాలిటీ లతో పాటు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కు జరుగు మున్సిపల్ ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ(బిఎస్పి )కీలక పాత్ర పోషిస్తుందని బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ ఆదివారం తెలిపారు. అణచివేయబడ్డ వర్గాల అభివృద్ధి, అధికారాన్ని అందించడమే బహుజన్ సమాజ్ పార్టీ లక్ష్యమని తెలిపారు.బిసి ,ఎస్సి ,ఎస్టిలకు, బహుజన వాదులకు బహుజన్ సమాజ్ పార్టీ ద్వారాలు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని, బహుజన వాదులందరూ మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ ఏనుగు జెండా ను ఎగిరేయాలన్నారు, ప్రజా సేవ చేయాలనే సంకల్పం ఉన్న బహుజన వాదులందరూ బిఎస్పి ఏనుగు గుర్తుపై పోటీ చేయాలని జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ కోరారు .





# బ్యాంకులో పోగొట్టుకున్న రూ.50 వేల నగదును బాధితుడికి అందజేత

**ఆసిఫాబాద్, జనవరి 18 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో పోగొట్టుకున్న రూ.50 వేల నగదును పోలీసుల సకాలంలో తీసుకున్న చర్యలతో గుర్తించి బాధితుడికి అందజేసినట్లు ఆసిఫాబాద్ సీఐ బాలాజీ వరప్రసాద్ తెలిపారు.వివరాల్లోకి వెళితే, శనివారం ఆసిఫాబాద్ మండలం అప్పపల్లి గ్రామానికి చెందిన బాపురాం ఎస్బీఐ బ్యాంకులో రూ.2 లక్షల నగదును విత్‌డ్రా చేశారు. అనంతరం బ్యాంకులోనే కూర్చొని నగదును లెక్కపెట్టే క్రమంలో రూ.50 వేలును పక్కన పెట్టి మర్చిపోయారు. ఇంటికి వెళ్లిన తర్వాత నగదును పరిశీలించగా రూ.50 వేలు తక్కువగా ఉన్నట్లు గుర్తించి వెంటనే ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే పోలీసులు బ్యాంకులోని సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించి, అక్కడ మర్చిపోయిన నగదును తీసుకెళ్లిన వ్యక్తిని గుర్తించారు. అతనిని సంప్రదించి రూ.50 వేల నగదును స్వాధీనం చేసుకుని, పూర్తి విచారణ అనంతరం బాధితుడు బాపురాంకు సీఐ బాలాజీ వరప్రసాద్ చేతుల మీదుగా నగదును అందజేశారు. పోలీసుల వేగవంతమైన దర్యాప్తు, బాధ్యతాయుతమైన చర్యలతో బాధితుడికి న్యాయం చేయడంపై జిల్లా ఎస్పీ నితిక పంత్ ఆసిఫాబాద్ పోలీసులను అభినందించారు.

# మేయర్ పదవి పైగంపెడు ఆశలు!

**మంచిర్యాలరూరల్ జనవరి18(ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పదవి బీసీ జనరల్‌కు కేటాయించడంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.అధికార కాంగ్రెస్ పార్టీలోనే కాకుండా విపక్షాలైన బిఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన నేతలు కూడా మేయర్ పదవిని దక్కించుకునేందుకు ఇప్పటి నుంచే కదలికలు ప్రారంభించినట్టు సమాచారం.రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు తమ తమ అధిష్టానాలను ప్రసన్నం చేసుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం, ప్రజా సమస్యలపై స్పందించడం,సామాజిక వర్గాల మద్దతు కూడగట్టడం వంటి చర్యలతో తమను తాము బలమైన అభ్యర్థులుగా నిలబెట్టుకునే ప్రయత్నం సాగుతోంది.ప్రత్యేకంగా బీసీ జనరల్ కేటాయింపు కావడంతో బీసీ వర్గాలకు చెందిన ఆశావహ నేతల్లో ఉత్సాహం వెల్లువెత్తుతోంది.ఇదే సమయంలో పార్టీ టికెట్ల కోసం అంతర్గత పోటీ కూడా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎవరి బలం ఏమిటి, ఎవరి వెనుక ఎంత ప్రజా మద్దతు ఉంది అనే అంశాలపై పార్టీలు లోతైన విశ్లేషణ చేస్తున్నట్టు తెలుస్తోంది.మంచిర్యాల నగర అభివృద్ధి, మౌలిక వసతులు,పారిశు ధ్యం,ఉపాధి అవకాశాలు వంటి అంశాలు ఈ ఎన్నికల్లో కీలకంగా మారనున్నాయి.ఈనేపథ్యంలో ప్రజలకు దగ్గరగా ఉండే నాయకుడికే మేయర్ పదవి వరించే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.మరి చివరకు మంచిర్యాల కార్పొరేషన్ మేయర్ పదవి ఏ పార్టీ నాయకున్ని వరిస్తుందో,ఎవరి ఆశలు ఫలిస్తాయో వేచి చూడాల్సిందే.



## కోల్ ఇండియా లిమిటెడ్ ప్రధాన కార్యాలయంలో....ఈ నెల 28 న కోల్ ఇండియా లిమిటెడ్ అపెక్స్ జెసిసి సమావేశం





**మంచిర్యాల, 18, జనవరి ( ప్రజా జ్యోతి ):** కోల్ ఇండియా లిమిటెడ్ ప్రధాన కార్యాలయంలో ఈ నెల 28 న కోల్ ఇండియా లిమిటెడ్ అపెక్స్ జెసిసి సమావేశం జరుగనున్నది. ఇతర కమిటీలు ఫిబ్రవరి నెలలో సమావేశం కానున్నాయి. కోల్ ఇండియా ద్వైపాక్షిక కమిటీలు కేవలం వినోదంగా మారాయి. 12 వ జెబిసిసిఐ ఏర్పాటుకు సమయం ఆసన్నమైంది. ఈ సమావేశం వచ్చే నెలలో ఏర్పాటు ప్రారంభమవుతుంది, చర్చ ప్రారంభమవుతుంది. 11వ జెబిసిసిఐ అన్ని కమిటీల కార్యకలాపాలను పరిశీలిస్తే, ఎటువంటి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోలేదని స్పష్టమవుతుంది. దాదాపు ఈ కమిటీలన్నీ తెల్ల ఏనుగులు లేదా నాయకులకు వినోద కమిటీలు మాత్రమే అని నిరూపించబడ్డాయి. అతి ముఖ్యమైన కమిటీ, స్టాండర్డైజేషన్ కమిటీ, పూర్తిగా భిన్నమైన విషయం. ఉద్యోగుల కేడర్‌కు సంబంధించిన సాంకేతిక ఉప-కమిటీ ఇప్పటివరకు రెండు సమావేశాలు మాత్రమే నిర్వహించింది. మొత్తం స్టాండర్డైజేషన్ కమిటీ ఆరు సమావేశాలు జరిగాయి. మొదటి సమావేశం 14,నవంబర్ 23న, రెండవ సమావేశం 6,ఫిబ్రవరి, 24న, మూడవ సమావేశం 29,సెప్టెంబర్,24న , నాలుగవ సమావేశం 3.జూన్ ,25 న, అలాగే అయిదవ 25,సెప్టెంబర్ 25 తేదీల్లో సమావేశాలు జరిగాయి. బోనస్‌లను నిర్ణయించడానికి ఇక ఆరవ సమావేశం 25,సెప్టెంబర్ 25న సమావేశం జరిగింది. ఇది ఇలా ఉండగా మిగులు త్రైమాసిక వినియోగ కమిటీ 19,డిసెంబర్ ,23 న ఏర్పడింది. దీని మొదటి సమావేశం 20,మార్చి,24 న, రెండవ సమావేశం 28,ఆగస్ట్ 24 న, మూడవ సమావేశం 5,సెప్టెంబర్, 24 న జరిగాయి. ఈ సమావేశాల ఫలితంను పరిశీలిస్తే, డేటాకు సంబంధించిన ఆరోపణలు, ప్రతివాద ఆరోపణలు, షెడ్యూల్ చేయబడిన కానీ నిర్వహించబడని అన్ని కంపెనీలకు భౌతిక సందర్శనలు. సాంకేతిక ఉప-కమిటీ సమావేషాలు 25,జనవరి, 24న, 6,జూన్, 25 తేదీల్లో రెండు సమావేశాలు జరిగాయి. రెండవ సమావేశంలో, ముసాయిదా కేడర్ పథకంపై అభిప్రాయాలను సేకరించడానికి అన్ని కంపెనీలను సందర్శించాలని నిర్ణయించారు. సిత్రం ఏమిటంటే ఒక కంపెనీ తప్ప మరే కంపెనీని సందర్శించలేదు. ఇవి కాకుండా, సిపిఆర్ ఎంఎస్-మెడికల్ కార్డ్ (నాన్-ఎక్స్క్యూటివ్)కు స్థిరత్వం కోసం ఏర్పాటు చేయబడిన కమిటీ దాని రెండవ సమావేశంలోనే దాని సూచనలను ఖరారు చేసి, వాటిని ప్రామాణీకరణ కమిటీకి సిఫార్సు చేసింది. ఇది కూడా పెండింగ్‌లో ఉన్న చోటనే ఉంది. కారుణ్య ఉపాధి కోసం ఎస్ ఓ పి సమీక్షించడానికి ఏర్పాటు చేయబడిన ఉప కమిటీ కూడా దాని నివేదికను ప్రామాణీకరణ కమిటీకి సమర్పించింది. అది పెండింగ్‌లో ఉన్న చోటనే ఉంది. ఈ అంశాలు అన్ని కోల్ ఇండియా లిమిటెడ్ ప్రధాన కార్యాలయంలో ఈ నెల 28 న కోల్ ఇండియా లిమిటెడ్ అపెక్స్ జెసిసి సమావేశం లో చర్చకు రానున్నాయి .మరి ఫలితాలు ఏ విధంగా ఉంటాయి, కార్మికులకు ఎంత మేరకు మెలు జరుగుతుంది ..ఉపయోగపడే అంశాల్లో వాటిని చర్చించి తీర్మానిస్తారో వేచి చూద్దాము.

## భారత కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి నెట్టే లేబర్ కోడ్స్ లను రద్దు చేయాలి

**హైకోర్టు ప్రముఖ న్యాయవాది ఆభీద్ హుసేన్**



**ఆసిఫాబాద్, జనవరి 18 (ప్రజాజ్యోతి):** సిర్పూర్ కాగజ్ నగర్ పట్టణంలో యాదవ సంఘం భవనంలో ముంజం శ్రీనివాస్ అధ్యక్షతన సిర్పూర్ పేపర్ మిల్ మజ్దూర్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయవాది ఆభీద్ హుసేన్ హుస్సేన్ కు అభినందన సభ జరిగింది. సిర్పూర్ పేపర్ మిల్లులో వెరిఫికేషన్ గుర్తింపు ఎన్నికలను అడ్డుకునే ప్రయత్నం చేసిన ఎస్ పి యం యాజమాన్యం యొక్క కుయుక్తులను భగ్నం చేస్తూ సకాలంలో ఇన్ప్లీడై కౌంటర్ పిటిషన్ దాఖలు చేసిన హైకోర్టు ప్రముఖ న్యాయవాది ఆబిద్ హుస్సేన్ ని సిర్పూర్ పేపర్ మిల్స్ మజ్దూర్ యూనియన్, రీ, నెం. ఈ 2510,సీఐటీయూ తరపున కార్మికులు అభినందన సభ ఏర్పాటు చేసి.ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా జరిగిన అభినందన సభ లో ఆబిద్ హుస్సేన్ మాట్లాడుతూ.. నేను న్యాయవాది వృత్తి చేపట్టకముందే సీఐటీయూలో పనిచేశాను, కాబట్టి కార్మికుల పక్షాన నికరంగా నిలబడి పనిచేసేది సీఐటీయూ కాబట్టే, నేను కాగజ్ నగర్ నివాసిని కాబట్టే, ఇక్కడున్నటువంటి కార్మికులకు అన్యాయం జరగకూడదని, వెంటనే ఎన్నికలు రావాలనే సదుద్దేశంతో ఎస్పీఎం యాజమాన్యం వేసినటువంటి కేసులో ఇంప్లీడై కౌంటర్ పిటిషన్ దాఖలాలు చేసినట్టు తెలిపారు. మనం సకాలంలో స్పందించకుంటే మిగతా కార్మిక సంఘాలకు కౌంటర్ పిటిషన్ దాఖలా చేసే అవకాశాలు ఉండేవి కావని మనం ముందుగా పిటిషన్ వేయడం వల్ల సమయం దొరికి మిగతా సంఘాలు కూడా తమ లాయర్లను పెట్టుకున్నారని, అందరూ ఎన్నికలు కావాలని కౌంటర్ పిటిషన్లు వేశారని, అందుకు అనుగుణంగా తీర్పు కార్మికుల పక్షాన వచ్చిందని మేనేజ్మెంట్ వేసినటువంటి కేసు డిస్మిస్ అయిందని తెలియజేశారు. భారత కార్మిక వర్గాన్ని కట్టు బానిసత్వం లోకి నెట్టేసే విధంగా భారత ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందన్నారు. ఆ విధంగా అవి కనుక అమలు అయితే గతంలో స్వాతంత్రానికి పూర్వము స్వాతంత్రం అనంతరము పోరాడి సాధించుకున్న 29 చట్టాలు రద్దు అవుతాయని దానితో కార్మిక వర్గం బానిసలుగా నెట్టివేయబడతారని అన్నారు.రాబోయే కాలంలో కార్మికులకు న్యాయం జరగాలంటే కార్మికుల చట్టాలపై అవగాహన ఉన్నటువంటి నాయకత్వం గెలిస్తేనే కార్మికులకు న్యాయం జరుగుతుందని, భవిష్యత్తులో కార్మికుల పక్షాన నిలబడేటువంటి నాయకులని గెలిపించుకోవాలని కార్మికులను కోరారు. రానున్న కాలంలో కార్మిక వర్గం గడ్డు కాలాన్ని ఎదుర్కోవాల్సి వస్తుంది అని లేబర్ కోడ్స్ వ్యతిరేకంగా పోరాటం చేయాల్సినటువంటి అవసరం మీ మీద కూడా ఉంది అని తెలియజేశారు.కార్యక్రమంలో సిర్పూర్ పేపర్ మిల్ మజ్దూర్ యూనియన్ ఉపాధ్యక్షుడు ముంజం శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ కుశన రాజన్న,సహాయ కార్యదర్శి అంగల శ్రీనివాస్,కోశాధికారి నీలి రాజన్న,గడమల్ల మహేష్,మొగిలి వెంకటేష్,బూర సదయ్య తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ ఈకేవైసీ అప్డేట్ సద్వినియోగం చేసుకోవాలి

**ఆసిఫాబాద్, జనవరి 18 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండలం చౌపన్ గూడ గ్రామ పంచాయతీ పరిధిలోని సడక్ గూడ గ్రామంలో ఐదు సంవత్సరాలు పై వయస్సు పిల్లలు మరియు ఆధార్ అప్డేట్ చేయించుకున్న లబ్ధీదారులకు రేషన్ ఈకేవైసీ చేపట్టారు.ప్రతి లబ్ధీదారులు రేషన్ ఈకేవైసీ చేయించుకోవాలని డీలర్ రాయిసిడం ఫక్రు సూచించారు.గ్రామపంచాయతీ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.పలువురు ఉపయోగించుకున్నట్లు పేర్కొన్నారు. ఇంకా సద్వినియోగం చేసుకోని వారుంటే తక్షణమే చేసుకోవాలన్నారు. లేనియెడల రేషన్ తీసుకునేటప్పుడు రేషన్ వచ్చే సదుపాయం ఉండకపోవచ్చని పేర్కొన్నారు.మాజీ సర్పంచ్ అన్నిగా తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కృషి ఫలితంగానే ఫోటో బ్రిడ్జిలు మంజూరు

- 30 కోట్ల నిదులు కూడా విడుదల
- బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్

**మంచిర్యాల, 18, జనవరి ( ప్రజా జ్యోతి ):** బిజెపి కృషి ఫలితంగానే మంచిర్యాల పట్టణంలో ఫోటోవర్ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించిందని మంచిర్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ తెలిపారు . బీజేపీ మంచిర్యాల కార్పొరేషన్ ఆధ్వర్యంలో బీజాపీ జిల్లా అధ్యక్షులు నగునూరీ వెంకటేశ్వర్ గౌడ్ నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి న తర్వాత . సందర్భంగా జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. మంచిర్యాల టూ టౌన్ లో ఉంటున్న దాదాపు 70 వేల మంది ప్రజలు గత 60 సంవత్సరాలుగా రైల్వే లైన్ కారణంగా నరకయాతన అనుభవిస్తున్నారని, గత కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల నాయకులు టూ టౌన్ ప్రజల్ని ఓటర్లుగానే గుర్తించారని . కానీ బీజేపీ రాష్ట్రఉపాధ్యక్షులు వేరబెల్లి రఘునాథ్ చలవతో వారెన్నో సార్లు రైల్వే జీఎంని ఢిల్లీలో రైల్వే మినిస్టర్ ని కలిసి ప్రజల సమస్యల్ని విన్నపించడం జరిగింది అన్నారు. అందుకు కేంద్ర ప్రభుత్వం మంచిర్యాలకి ఫుట్ ఓవర్ బ్రిడ్జి సాంక్షన్ చేయడం జరిగిందని, 30 కోట్ల నిదులను కూడా విడుదల చేయడం జరిగిందన్నారు .ఇంకా రఘునాథ్ చలవతో అండర్ బ్రిడ్జి, వందే భారత ఎక్స్ప్రెస్ లు కూడా అందుబాటులోకి వచ్చాయని, వందే భారత ఎక్స్ప్రెస్ మంచిర్యాలలో ఆపు ఇవ్వడం భారతీయ జనతా పార్టీ కృషి ఫలితంగా జరిగిందని, ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బండి సంజయ్ అధికారికంగా 30 కోట్లతో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అనుమతి ఇచ్చారని, ఇందులో భాగంగా అధునాతన టెక్నాలజీతో మంచిర్యాల టూ టౌన్ ప్రజలకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి ర్యాంపు , ఎక్సిలేటర్ దుబాట్లోకి రానున్నాయని, భవిష్యత్తులో లిఫ్ట్ కూడా ఏర్పాటు చేయడానికి అనుగుణంగా ఈ నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనీరయర్ నాయకులు, జిల్లా రాష్ట్ర నాయకులు, పట్టణ నాయకులు మరియు ప్రజలు పాల్గొనడం జరిగింది. రంగ శ్రీశైలం,బోయిని హరికృష్ణ అమిశెట్టి రాజ్ కుమార్, పురుషోత్తం జాజు, పానగంటి మధు, పట్టి వెంకటకృష్ణ, తరుణ్ సింగ్ పాల్గొన్నారు.



## మండల స్థాయి ప్రో కబడ్డీ పోటీలలో కిష్టాపూర్ జట్టు రికార్డ్ స్థాయిలో ఘన విజయం



**జైపూర్, 18, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా జైపూర్ మండల్ కిష్టాపూర్ గ్రామపంచాయతీలో యువజన సంఘం, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఈ నెల 16, 17 తేదీల్లో రెండు రోజుల అటు ప్రో కబడ్డి పోటీలను నిర్వహించారు. కిష్టాపూర్ లోని మల్లికార్జున స్వామి దేవాలయం ముందు మైదానం లో ఉత్కంఠ భరితంగా ఈ పోటీలను నిర్వహించారు.దఈ పోటీలలో మండలంలోని కిష్టాపూర్ కుందారం నర్సింగాపూర్ షెట్పల్లి టేకుమట్ల ఇందారం పెగడపల్లి మిట్టపల్లి పలు గ్రామాల యువ క్రీడాకారులు మొత్తం 12 జట్లు ఈ పోటీలలో పాల్గొనగ కిష్టాపూర్, నర్సింగాపూర్ జట్లు ఫైనల్ కు చేరుకున్నాయి. హెూరాహెూరీగా సాగిన ఫైనల్ ఆటలో కిష్టాపూర్ జట్టు 7 పాయింట్స్ తేడాతో నర్సింగాపూర్ జట్టుపై ఘన విజయం సాధించింది. ఈ పోటీలలో మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్ 2026 కిష్టాపూర్ మొదటి విజేత గా స్థానం కైవసం చేసుకుంది. నర్సింగాపూర్ జట్టు రెండవ విజేతగా స్థానం దక్కించుకున్నారు. ఈ క్రీడా పోటీలు తిలకించడానికి వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రీడాభిమానుల నుంచి విశేష స్పందన లభించింది. కబడ్డీ పోటీలు ముగియడం తో కిష్టాపూర్ సర్పంచ్ దుర్గం మహేష్, ఉప సర్పంచ్ మాయ శ్రీధర్, చెన్నూర్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ చందుపట్ల పాపిరెడ్డి, గ్రామ సీనియర్ నాయకులు మల్ల సత్యనారాయణరెడ్డిలు విజేతలకు మెమొంటోలను, నగదును బహుమతులుగా అందజేశారు. మొదటి స్థానంలో విజేతగా నిలిచిన కిష్టాపూర్ జట్టుకు బహుమతిగా 11 వేల 111 నగదు.రెండవ విజేత బహుమతిగా నర్సింగాపూర్ జట్టుకు 5 వేల 555 నగదు బహుమతిగా బెస్ట్ ఆఫ్ పాయింట్స్ గా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా లంబు అనిల్ రెడ్డి ముల్కల అజయ్ బ హుమతులను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్ల సత్యనారాయణ రెడ్డి మొదటి విజేతలకు 5 వేల నగదు చీదురాల జైపాల్ రెడ్డి 2 వేల నగదు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు మేనేజ్మెంట్ ఒక వెయ్యి నగదు బహుమతులు బహూకరించారు. ఈ మండల స్థాయి పోటీలలో వరుసగా రెండో సంవత్సరం కూడా కిష్టాపూర్ రికార్డు స్థాయిలో మొదటి స్థానం కైవసం చేసుకున్నందుకు కిష్టాపూర్ జట్టు సంతోషంగా హర్షద్వానాలతో గ్రామ ప్రజలతో కలసి టపాసులు పేలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. దీనితో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొన్నది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సీనియర్ నాయకులు, యువత, క్రీడాభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి

త్వరలో బిఆర్ఎస్ పార్టీ లో చేరనున్నట్లు సమాచారం



**మంచిర్యాల, 18, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీకి తాజాగా రాజీనామా చేశారు, అనేకంటే గుడ్ బై చెప్పారని చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని, చెన్నూరు ఎమ్మెల్యే మంత్రి వివేక్ వెంకటస్వామి ఒంటెద్దు పోకడలు చూడలేక కాంగ్రెస్ పార్టీకి తాను రాజీనామా చేస్తున్నట్లు మంచిర్యాల డిసిసి జిల్లా అధ్యక్షునికి పంపిన లేఖలో వివరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ గా ఆయన కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. త్వరలోనే తన అనుచర వర్గంతో సమావేశాలన్ని నిర్వహించి తదుపరి కార్యాచరణ ప్రకటిస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. చెన్నూర్ నియోజకవరం లో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడ మంత్రిగా పనిచేస్తున్న అప్పుడు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి అయిన గడ్డం వివేకే వెంకటస్వామి గొలుపు కోసం మూల రాజిరెడ్డి తనదైన పాత్ర పోషించారు. మరి అలాంటి వ్యక్తి కాంగ్రెస్ పార్టీలో ఇమడ లేక రాజీనామా చేశారా..? .. లేక వ్యక్తిగతంగా మంత్రి తో విభేదాలతో రాజీనామా చేశారా అనేది వెలుగులోకి రావాల్సి ఉన్నది. కాగా కాంగ్రెస్ పార్టీకి బై బై చెప్పిన మూల రాజిరెడ్డి టిఆర్ఎస్ పార్టీ వైపు వెల్ల నున్ననట్లు తెలుస్తోంది. చెన్నూరు నియోజకవర్గ నుంచి వందల కార్లతో ఇటీవల గెలిచిన 20 మంది సర్పంచులు, ముఖ్య కార్యకర్తలతో చెన్నూరు నుంచి హైదరాబాదుకు తెలంగాణ భవన్ కు వెల్లి బిఆర్ఎస్ లో చేరతారని సమాచారం. చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, మంచిర్యాల జిల్లా పార్టీ అధ్యక్షుడు బాల్క సుమన్ ఆధ్వర్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకొనున్నట్లు తెలిసింది.

## కార్పొరేషన్ ఎన్నికల్లో రాజకీయ రణరంగం!




**మంచిర్యాలరూరల్ జనవరి18(ప్రజాజ్యోతి):** మంచిర్యాల కార్పొరేషన్‌లో రిజర్వేషన్లు ఖరారవడంతో స్థానిక రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బి.ఆర్.ఎస్,బీజేపీ పార్టీల జెండాలను భుజస్కంధాలపై మోస్తూ గెలుపుకోసం అహర్నిశలు శ్రమించిన ముఖ్య నాయకులు,కింది స్థాయి కార్యకర్తలు నేడు ఆశతో టికెట్ల కోసం ఎదురుచూస్తున్నారు. పార్టీకి కష్టకాలంలో అండగా నిలిచిన తమకే ఈసారి అవకాశం దక్కుతుందన్న నమ్మకంతో టికెట్ల వారికే ఖరారు చేస్తారని భావిస్తున్నారు. ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతోంది. పార్టీకి ప్రాణం పోసిన కార్యకర్తల కృషికి గుర్తింపా,లేక ఎన్నికల ఖర్చులు భరించగలిగే బడా వ్యాపార నాయకులకే "బ్రహ్మరథం" పడుతుందా? అనే సందేహం కార్యకర్తల్లో కలవరాన్ని సృష్టిస్తోంది. ప్రజల్లో పార్టీని నిలబెట్టేందుకు ఊరు ఊరునా తిరిగిన వారు,జెండాలు మోసిన వారు,సోషల్ మీడియాలో పార్టీ గొంతుకగా నిలిచిన వారు నేడు పక్కకు నెట్టబడితే అది రాజకీయ పార్టీలకు ప్రమాదకర సంకేతమే.డబ్బు రాజకీయాలే పైచేయి సాధిస్తే, సిద్ధాంతాలు, త్యాగాలు కేవలం నినాదాలకే పరిమితమవుతాయి. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బి.ఆర్.ఎస్, బీజేపీలు ఈసారి అయినా కార్యకర్తల ఆర్థిక స్థితిని, వారి దీర్ఘకాలిక కృషిని పరిగణలోకి తీసుకొని టికెట్లు కేటాయిస్తాయా,లేక గెలుపు పేరుతో డబ్బున్న అభ్యర్థులకే పెద్దపీట వేస్తాయా, అన్నది మంచిర్యాల రాజకీయ భవిష్యత్తును నిర్ణయించనుంది.కార్యకర్తలకు న్యాయం జరిగితేనే ప్రజల్లో పార్టీకి నమ్మకం పెరుగుతుంది. లేనిపక్షంలో "పార్టీ కోసం పనిచేసినవారు పక్కకు, పార్టీని కొనగలిగినవారికి అధికార పీఠం" అన్న విమర్శలు మరింత బలపడటం ఖాయం. ఇప్పుడు అందరి చూపు పార్టీ అధిష్టానాల నిర్ణయాలపైనే ఆధారపడింది.

## పోలీస్ బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన

జిల్లాలో పర్యటించనున్న ఇన్‌చార్జి మంత్రివర్యులు

**ఆసిఫాబాద్, జనవరి 18 (ప్రజాజ్యోతి):** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు సోమవారం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ నితిక పంత్ వాంకిడి మరియు కాగజ్‌నగర్ మండల పరిధిలో పర్యటించారు.ఈ సందర్భంగా పోలీస్ బందోబస్తుకు సంబంధించిన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి, అక్కడి పోలీస్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.మంత్రి పర్యటనను సజావుగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు నిర్వహణ తదితర అంశాలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా, శాంతిభద్రతలు కట్టుదిట్టంగా నిర్వహించాలని ఎస్పీ గారు సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వెంట ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్, కాగజ్‌నగర్ డీఎస్పీ వాహీదుద్దీన్, వాంకిడి సీఐ సత్యనారాయణ, కాగజ్‌నగర్ సీఐ ప్రేమ్ కుమార్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్-3 లో ఉద్యోగం సాధించిన అభ్యర్థులకు సన్మానం

**జన్నారం,జనవరి18(ప్రజాజ్యోతి) :** ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్-3 ఫలితాల్లో జన్నారం మండలం చెర్లపెల్లి గ్రామానికి చెందిన మర్రిపల్లి రాజ్ కుమార్ హైదరాబాద్ గ్రే హౌండ్స్ డిజిపి ప్రధాన కార్యాలయంలో ఉద్యోగం సాధించగా, రేండ్లగూడ గ్రామానికి చెందిన జక్కుల అనిల్ కుమార్ హైదరాబాదులోని మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఉద్యోగం సాధించారు. గ్రూప్ 3 లో ఉద్యోగాలు సాధించిన వీరిని ఆదివారం రోజున సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాముక కమలాకర్, రాష్ట్ర సహాధ్యక్షులు మురుమడుగుల రమేష్ మరియు ఉపాధ్యాయులు గుండి నరహరి శర్మ లు శాలువాలు మరియు పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రూప్-3 సాధించిన అభ్యర్థులు మాట్లాడుతూ గ్రూప్-1 సాధించడమే వారి లక్ష్యం అని తెలిపారు.



# మంచిర్యాల జిల్లాలో మంత్రుల పర్యటన





**మంచిర్యాల, 18, జనవరి,( ప్రజా జ్యోతి ):** కార్మిక, మైనింగ్ శాఖ మంత్రివర్యులు డా.జి.వివేక్ వెంకటస్వామి , ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు లు సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. వారి పర్యటన వివరాల ప్రకారం ఉదయం

10.30.గం.చెన్నూరు పట్టణ కేంద్రంలోని తాసిల్దారు కార్యాలయం ప్రక్కన 42కోట్ల 50లక్షల రూపాయలతో నూతన అడ్వాన్స్,టెక్నాలజీ, సెంటర్ కు భూమిపూజ అలాగే ఇందిరా మహిళ శక్తి సంబరాల కార్యక్రమంలో పాల్గొంటారు.

:11.30.గం.చెన్నూరు పట్టణ కేంద్రంలోని 16వ వార్డులో కొత్తగూడెం కాలనీలో 50 లక్షలతో నూతన ముదిరాజ్ భవన్ భూమిపూజ కార్యక్రమంలో పాల్గొంటారు.

మధ్యాహ్నం 12.గం.చెన్నూరు పట్టణ కేంద్రంలోని 8వ వార్డు కొత్తగూడెం కాలనీ నుంచి రావి చెట్టు వరకు 1కోటి, 40లక్షలతో బైపాస్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అలాగే చెన్నూరు మున్సిపాలిటీ 9వ వార్డులో మధు డ్రై క్లీనింగ్ షాప్ నుంచి దువ్వాసి మధురై ఇంటి వరకు 18 లక్షల 50 వేలతో సిసి రోడ్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

మధ్యాహ్నం:1.గం.చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెన్నూరు నియోజకవర్గ నూతన సర్పంచులతో జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు తో పరిచయ కార్యక్రమం లో పాల్గొంటారు. మధ్యాహ్నం :2.30.గం.క్యాతన్ పల్లి మున్సిపాలిటీ (రామకృష్ణాపూర్) లోని ఠాగూర్ స్టేడియంలో నిర్వహిస్తున్న ఇందిరా మహిళ శక్తి సంబరాల కార్యక్రమంలో పాల్గొంటారు.

3.గం.మందమర్రి మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఇందిరా మహిళ శక్తి సంబరాల కార్యక్రమంలో పాల్గొంటారు.

4.గం.మందమర్రి మున్సిపాలిటీ నేషనల్ హైవే నుండి నార్లపూర్ గ్రామంలోని స్కూల్ వరకు 1కోటితో సిసి రోడ్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

సాయంత్రం 4.20.గం.మందమర్రి మున్సిపాలిటీ 23వ వార్డులోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ వద్ద నుంచి దుర్గం ప్రభాకర్ ఇంటివరకు 10 లక్షలతో సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

సాయంత్రం: 4.40.గం.మందమర్రి మున్సిపాలిటీ 21వ వార్డులోని పోచమ్మ గుడి నుంచి సాకలి సది ఇంటి వరకు 12 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

సాయంత్రం 5.గం.మందమర్రి మున్సిపాలిటీ 15వ వార్డులోని రైల్వే స్టేషన్ రోడ్ నుండి శ్రీపతి నగర్ వరకు 1కోటితో డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు హాజరుకాగలరని కోరారు.

# గోల్డెన్ క్రికెట్ కప్ టోర్నమెంట్ ప్రారంభించిన కోనప్ప

**ఆసిఫాబాద్, జనవరి 18 (ప్రజాజ్యోతి):** కాగజ్ నగర్ ఎస్పీఎం క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న గోల్డెన్ క్రికెట్ కప్ టోర్నీని ఘనంగా సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా కోనప్ప మాట్లాడుతూ.. యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ పెరుగుతుందని అన్నారు. క్రీడలు స్నేహభావాన్ని, జట్టుగా పనిచేసే నైపుణ్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. టోర్నీలో పలు జట్లు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ప్రారంభ కార్యక్రమంలో క్రీడాకారులు, క్రీడాభిమానులు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో తదితరులు హాజరయ్యారు.

**ఆసిఫాబాద్ క్రికెట్ కప్-సీజన్ 2 ముగింపు: ఆసిఫాబాద్ ఎమ్మెల్యే**

ఆసిఫాబాద్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన ఆసిఫాబాద్ క్రికెట్ కప్ – సీజన్ 2" ముగింపు జరిగింది. ఎమ్మెల్యే కోవ లక్ష్మి అతిథిగా హాజరై, ఫైనల్ మ్యాచ్‌లో గెలుపొందిన విన్నర్ జట్టుకు మరియు రన్నర్ జట్టుకు ట్రోఫీలతో పాటు నగదు బహుమతులను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ…యువత క్రీడల్లో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, ఇలాంటి టోర్నమెంట్లు క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీస్తాయని పేర్కొంటూ, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన క్రికెట్ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, టౌన్ ప్రెసిడెంట్ అహ్మద్, బీఆర్ఎస్ నాయకురాలు మర్సకోల సరస్వతి, నాయకులు చిలువేరు వెంకన్న, నిస్సార్ భాయ్, ఇస్లాం భాయ్,దూడల అశోక్, పొన్నాల నారాయణ,జావీద్ భాయ్, అహ్మద్ భాయ్, సల్మాన్ ఖాన్,తాజ్, రవి, సాజిద్, అన్సార్, హనుమండ్ల జగదీశ్, క్రీడాకారులు, పాల్గొన్నారు. మంత్రి జూపల్లి ఆధ్వర్యంలో వాంకిడి మండలంలో పలుఅభివృద్ధి కార్యక్రమాలు ఈ సందర్భంగా వాంకిడి మండల అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ..సోమవారం సాయంత్రం 03:40 గంటల నుంచి 05:30 గంటల వరకు వాంకిడి మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరగనున్నాయి.ఈ సందర్భంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన, కేజీబీవీ వాంకిడి లో అదనపు తరగతి గదుల ప్రారంభం, జెడ్పీఎస్ఎస్ వాంకిడి కలాన్ లో బాలుర హాస్టల్ భవనానికి శంకుస్థాపన, ఏహెచ్ఎస్ వాంకిడిలో అదనపు తరగతి గదుల ప్రారంభం. పిహెచ్సీ వాంకిడి ప్రారంభో త్సవం, వాంకిడి మండలం చిన్నగూడ గ్రామంలో టిడబ్ల్యు పిఎస్ టీడబ్లుపీఎస్ ప్రారంభం. జైత్పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం జరగనున్నాయి.ఈ కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, మీడియా మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు ఆయన విజ్ఞప్తి చేశారు.



# జన్నారం మండలం రాంపూర్‌లో విషాదం

**ఆర్థిక ఇబ్బందులతో వికలాంగుడైన కొడుకును చంపి తండ్రి ఆత్మహత్య**

**జన్నారం,జనవరి18(ప్రజాజ్యోతి) :** జన్నారం మండలం రాంపూర్ గ్రామంలో ఆర్థిక ఇబ్బందులతో వికలాంగుడైన కుమారుడని చంపి తండ్రి ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది.ఎస్.ఐ గొల్లపెల్లి అనూష తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన పాలగాని భూమయ్య(45) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు,ఒక కొడుకు ఉన్నాడు.కుమారుడు పాలగాని కార్తీక్(9)పుట్టుకతోనే వికలాంగుడు మరియు చెవులు వినపడవు.రెండు సంవత్సరాల నుండి మృతుడు పాలగాని భూమన్న లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ మనోవేదనకు గురయ్యాడు. తన అనారోగ్యము మరియు వికలాంగుడైన కుమారుడని చూసుకోవడం భారంగా భావించి తీవ్ర ఆర్థిక ఇబ్బందుల వల్ల మానసిక ఒత్తిడిలో ఉన్న ఆయన, ఆదివారం ఆయన భార్య స్వరూప పొలం పనులకు వెళ్లిన సమయంలో మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో వికలాంగుడైన తన కుమారుడు కార్తీక్(9) గొంతును కత్తితో కోసి హత్య చేసి అనంతరం అదే కత్తితో తన గొంతును తాను కోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి పెద్ద కుమార్తె వర్ష ఆ ఘటనను గమనించి తల్లి స్వరూప కి సమాచారం అందించగా,తల్లి వచ్చి చూడగా రక్తం మడుగులో తండ్రి కొడుకులు మరణించి ఉన్నారు. భర్త అనారోగ్యం మరియు కుటుంబ పరిస్థితుల వల్ల మనోవేదనతో ఈ దారుణానికి ఒడిగట్టాడని భార్య స్వరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనూష తెలిపారు.

# స్నేహ యూత్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు

**జన్నారం,జనవరి18(ప్రజాజ్యోతి):** స్నేహ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జన్నారం మండల కేంద్రంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు.ఈ వాలీబాల్ పోటీలో గెలుపొందిన టీమ్లకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి కిరణ్ (ధర్మారం) టీం, రెండవ బహుమతి సంతోష్ టీంలు గెలుపొందగా, వారికి మండల విద్య అధికారి విజయకుమార్. బహుమతులు అందచేశారు. ఈసందర్భంగా ఎంఈవో విజయకుమార్ పోటీలు మాట్లాడుతూ క్రీడల వల్ల మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటామని,వాలీబాల్ పోటీలు నిర్వహించిన స్నేహ యూత్ అసోసియేషన్ ను అభినందించారు. ఈకార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షులు కట్ల రాజమౌళి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముజాఫర్ అలీఖాన్, టౌన్ ప్రెసిడెంట్ దుమల్ల రమేష్, ఎౕి సెల్ అధ్యక్షులు మామిడి పెల్లి ఇందయ్య,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్యం సతీష్, అంబేద్కర్ సంఘ మండల అధ్యక్షులు భరత్ కుమార్,మాజీ ఎంపీపీ మచ్చ శంకరయ్య ,ముత్యం రాజన్న, కంప సుధీర్,షాకీర్,స్నేహ అసోసియేషన్ సభ్యులు దుమల్ల ప్రవీణ్, రాజకుమార్, సుధాకర్. సురేష్. మల్క పవన్ ఎనోష్.తదితరులు పాల్గొన్నారు



# కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మంత్రి జూపల్లి పర్యటన

**రూ.257.27 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**



**కొమరం భీం జిల్లా ప్రతినిధి జనవరి 18 ప్రజా జ్యోతి :** పర్యాటక సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా జిల్లా వ్యాప్తంగా సుమారు రూ.257.27 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు పలు ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు కాగజ్‌నగర్ పట్టణంలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటారు. అలాగే రూ.26 కోట్లతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 30 పడకల నుంచి 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయనున్న పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తారు వాంకిడి మండలంలోని ఇందాని గ్రామంలో రూ.200 కోట్ల భారీ వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు మంత్రి శంకుస్థాపన చేస్తారు. అనంతరం వాంకిడి కలాన్ జడ్పీహెచ్ఎస్‌లో రూ.2.30 కోట్లతో నిర్మించనున్న బాలుర వసతి గృహానికి శంకుస్థాపన చేస్తారు. ఏహెచ్ఎస్ (బాలికల)లో రూ.60 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను, రూ.1.56 కోట్లతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) భవనాన్ని, చిన్నుగూడ గ్రామంలో రూ.13.50 లక్షలతో నిర్మించిన గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తారు. అలాగే జైత్‌పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి, లబ్ధిదారులతో కలిసి గృహ ప్రవేశ కార్యక్రమంలో మంత్రి జూపల్లి పాల్గొంటారు

**కొమరం భీమ్**

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో రూ.26 కోట్లతో నిర్మించనున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనానికి మంత్రి భూమిపూజ చేస్తారు. అనంతరం ఆసిఫాబాద్ రోజ్ గార్డెన్‌లో నిర్వహించే ఏఎంసీ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరవుతారు

**మంత్రి పర్యటన వివరాలు శ్రీరాలు**

కాగజ్‌నగర్ పర్యటన (మధ్యాహ్నం 12:30 03:30) మధ్యాహ్నం 12:30 గంటలకు సిర్పూర్ కాగజ్‌నగర్‌లోని ఎస్ పి ఎం గెస్ట్ హౌస్‌కు చేరుకుంటారు. మధ్యాహ్నం 02:00 గంటలకు నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటారు. ఎల్లగౌడ్ తోటలో 30 పడకల నుండి 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ( సిహెచ్ సి ) పనులను ప్రారంభిస్తారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తారు.


**వాంకిడి మండలం (సాయంత్రం 04:15 05:30)**

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. కేజీబీవీ వాంకిడిలో అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవం. వాంకిడి కలాన్ జడ్పీస్ లో బాలుర వసతి గృహ భవనానికి శంకుస్థాపన. వాంకిడి పిహెచ్సి చిన్నుగూడలో టి డబ్ల్యు పిఎస్ భవనాల ప్రారంభోత్సవం జైత్‌పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభిస్తారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం (సాయంత్రం 05:45 07:00) సాయంత్రం 05:45 గంటలకు ఆసిఫాబాద్‌లో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు సాయంత్రం 06:00 గంటలకు రోజ్ గార్డెన్‌లో జరిగే ఏఎంసి ఆసిఫాబాద్ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొంటారు

# ఖానాపూర్ లో ఘనంగా సాయిబాబా పల్లకి సేవ



పుర వీధుల గుండా ఊరేగింపు గోదారి ప్రాంతాన మహా అన్నదానం



**ఖానాపూర్ జనవరి 18( ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ పట్టణంలో గల శ్రీ వీరాంజనేయ శివ సాయి సమాజ్ ఆలయ ప్రాంగణంలోని సాయిబాబా వార్షికోత్సవం ఈ నెలలో 14 నుండి ప్రారంభమై 21 వరకు వివిధ ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు జాతరతో ముగుస్తుంది ఈ కార్యక్రమంలో భాగంగా పుష్య మాస అమావాస్య ఆదివారం రోజు పవిత్ర సాయిబాబా ఉత్స విగ్రహాల ఊరేగింపు పట్టణంలోని పురవీధుల గుండా అత్యంత వైభగ సాగింది ఈ మేరకు సాయిబాబా వేషాధారణ తో పాటు ఆ భక్తుడు చేసిన బాబా పాటలతో పాటు రామ కృష్ణ శ్రీమహావిష్ణు విఠలేశ్వర నృత్యాలు ఆయా పట్టణంలోని ముఖ్య పురవీధుల్లో ప్రజల్ని ఆకట్టుకున్నాయి శ్రీ వీరాంజనేయ శివ సాయి సమాధి జంగల్ హనుమాన్ నుండి విద్యానగర్ పద్మావతి నగర్ శాంతినగర్ శివాజీ నగర్ అంబేద్కర్ నగర్ దిలావర్పూర్ చౌరస్తా సాయి నగర్ శ్రీరామ్ నగర్ మీదుగా పవిత్ర ఉత్తరవాహిని గోదావరి నది తీరం వరకు సాగి అక్కడ ఉత్సవ విగ్రహాలకు స్నానాలు ఆదరింపజేశారు కార్యక్రమంలో పల్లకి సేవలో ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్ ఎస్సై రాహుల్ గైక్వాళ్లతోపాటు ఆలయ కమిటీ అధ్యక్షులు కొక్కుల ప్రదీప్ బక్కశెట్టి కిషోర్ ఆకుల శ్రీనివాస్, కరిపే శ్రీనివాస్ ఎనగందుల నారాయణ బిసి రాజన్న ముజిగల విలాస్ సల్ల చంద్రహాస్ రాజేందర్ మల్లేష్ భీమన్న తో పాటు వందలాది మంది భక్తులు పాల్గొనగా అనంతరం మహా అన్నదాన కార్యక్రమం జరిగింది





# రోజ్ గార్డెన్ సభ స్థలాన్ని పరిశీలించిన అజ్మీరా శ్యామ్ నాయక్

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 18 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ పట్టణంలోని రోజ్ గార్డెన్‌లో నిర్వహించనున్న ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకరణ మహోత్సవం మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు గౌరవ శ్రీ జూపల్లి కృష్ణారావు గారు హాజరు కానున్న నేపథ్యంలో, సమావేశ స్థల ఏర్పాట్లను ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ గారు పరిశీలించారు. ఈ సందర్భంగా అజ్మీరా శ్యామ్ నాయక్ గారు మార్కెట్ కమిటీ ఛైర్మన్ మంగ, ఆసిఫాబాద్ సీఐ బాలాజీ వరప్రసాద్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫైసల్, మురళీ, మోహన్, సంతోష్, హరీష్ తదితరులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమం విజయవంతం కావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆయన సూచించారు.

# గ్రామాభివృద్ధే లక్ష్యం-నూతన ప్రజాప్రతినిధులకు సుగుణక్క సూచన

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 18 ప్రజా జ్యోతి:** లింగాపూర్ మండలానికి చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులకు శనివారం లింగాపూర్ మండల కేంద్రంలో ఘన సన్మానం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క నూతన ప్రజాప్రతినిధులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సర్పంచులు, ఉపసర్పంచులు పనిచేయాలని సూచించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పాలన సాగించాలని ఆమె కోరారు. అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయానికి వ్యతిరేకంగా ఈ నెల 20 నుంచి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం గ్రామీణ పేదల జీవనాధారమని, ఆ పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగించే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని కాపాడేందుకు పార్టీ శ్రేణులు, ప్రజలు ఐక్యంగా ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు లోకేందర్, స్థానిక సర్పంచ్ రాజశేఖర్, సర్పంచులు గంగాదేవి--రమేష్, శేషు నారాయణ, హాత్య, ఉదయ్ సింగ్, బాబు లాల్, రవి, మరుబాయితో పాటు కాంగ్రెస్ నాయకులు అనిల్, సునీల్, రమేష్, బలిరామ్ శ్రీకాంత్ పాల్గొన్నారు.



# సమ్మక్క-సారలమ్మ జాతర దుకాణాలకు బహిరంగ వేలం

- 21న చిన్నాఅరటిపల్లి స్టేజి వద్ద జాతర నిర్వహణ
- ఆసక్తి గల వారు 20లోగా పేర్లు నమోదు చేసుకోవాలి
- జాతర కమిటీ అధ్యక్షులు గుండం రారాజు



**?తిర్యాని, జనవరి 18 ( ప్రజా జ్యోతి) :** మండలంలోని కన్నెపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల చిన్నాఅరటిపల్లి స్టేజి వద్ద కొలువుదీరిన ఆదివాసీల ఆరాధ్య దైవం శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర ఉత్సవాలకు రంగం సిద్ధమైంది. జాతరను పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసే వివిధ రకాల దుకాణాలకు ఈనెల 21వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు జాతర నిర్వహణ కమిటీ అధ్యక్షులు గుండం రారాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు ?జాతర ప్రాంగణంలో కొబ్బరికాయలు, బెల్లం, కోళ్లు, మద్యం తదితర దుకాణాల నిర్వహణకు ఈ వేలం పాట ఉంటుందని ఆయన పేర్కొన్నారు. వేలంలో పాల్గొనదలచిన వారు రూ. 1,000/- డిపాజిట్ చెల్లించి, ఈనెల 20వ తేదీ సాయంత్రం లోపు తమ పేర్లను కమిటీ వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. నిర్ణీత సమయంలోగా పేర్లు నమోదు చేసుకున్న వారు మాత్రమే 21న జరిగే వేలం ప్రక్రియకు అర్హులని స్పష్టం చేశారు. జాతరను విజయవంతం చేసేందుకు భక్తులు, వ్యాపారులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉప అధ్యక్షులు జూగునాక జంగు, జనరల్ సెక్రెటరీ అర్జున్, కోశాధికారి తిరుపతి సర్పంచ్ తుంరం మాన్కు మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కెరమెరి మండల మాలి సంఘం నేతల చేత బాలాజీ శాలువుతో సన్మానం



**కెరమెరి జనవరి 18,ప్రజా జ్యోతి:** కెరమెరి మండలంలోని ఉమ్రి గ్రామానికి చెందిన సెండే బాలాజీ (తండ్రి: సెండే పోశెట్టి) సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన సందర్భంగా కెరమెరి మండల మాలి సంఘం నాయకులు ఆయనను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల మాలి సంఘం అధ్యక్షుడు కోట్రంగే తిరుపతి, ఉపాధ్యక్షుడు మొహర్ల్ నాగేష్, ప్రచార కార్యదర్శి మొహర్లె శ్రీధర్ పాల్గొని బాలాజీని అభినందించారు. అలాగే సావర్ఖేడ గ్రామ సర్పంచ్ కె. తులిసిరామ్ ఉమ్రి గ్రామ ఉపసర్పంచ్‌తో పాటు కమిటీ సభ్యులు సిహెచ్. శంకర్, ఎం. ముకుందరావు, ఎన్. పాలకరావు, వి. సాగర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత యువత కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అభినందనీయమని పేర్కొంటూ, బాలాజీ భవిష్యత్తులో దేశ సేవలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

# ధర్మారం పోచమ్మ అమ్మవారికి గంగా జల అభిషేకం

**లక్ష్మణ్ చందా,జనవరి 18, (ప్రజా జ్యోతి):** మండలంలోని ధర్మారం గ్రామం లో మాఘీ అమావాస్య పుం స్కరించుకొని భక్తులు గోదావరి నది తీరానికి వెళ్లి పవిత్రమైన గోదావరి స్నానమాచరించి, డప్పుల చప్పులతో, సన్నాయి వాయిద్యాలతో, శివసత్తుల పూన కాలు, నృత్యాలు వేసి భక్తులకు దర్శనం ఇస్తారు. ఇది ఊరేగింపులో ముఖ్యమైన ఘట్టం,గంగా జలాన్ని ఊరే గింపుగా, భక్తి శ్రద్ధలతో గ్రామస్తులు భక్తులు తమ ఇలవేల్పుగా భావించి పోచమ్మ తల్లిని గ్రామా దేవతగా భావించి అమ్మవారికి గంగ జలం సమర్పిస్తారు. అమ్మవారు ప్రజలను వ్యాధులు కష్టాల నుండి రక్షిస్తుందని, ఇది దుష్టశక్తులను తొలగించి, వ్యాధుల నుండి రక్షించి, సకల శుభాలు చేకూరుస్తుందని ఇక్కడి ప్రజల నమ్మకం







# ఖానాపూర్ లో 20 సంవత్సరాల పూర్వ ఎస్ఎస్సి సి విద్యార్థినుల అపూర్వ సమ్మేళనం

**ఖానాపూర్ జనవరి 18( ప్రజా జ్యోతి ):** గత 20 సంవత్సరాల క్రితం 10వ తరగతి పదవ చదువుకున్న ఎస్ఎస్సి బ్యాచ్ 2004- 2005 పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరిగింది జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ఖానాపూర్ లో చదువుకున్న విద్యార్థినిలు ఎక్కడెక్కడో ఉన్నవారిని ఆహ్వానించి వారిని ఘనంగా సన్మానించారు అలనాటి జ్ఞాపకాలను మననం చేసుకొని తీపి గుర్తులను నెమరేసుకున్నారు ఈ కార్యక్రమంలో పాత ఎల్లాపూర్ ప్రధానోపాధ్యాయురాలు ఆసూరి రమాదేవి , విశ్రాంత ఆంగ్ల ఉపాధ్యా యురాలు సునీత ,, ఆంగ్ల ఉపాధ్యాయురాలు శ్రీలత, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు లావణ్య, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, తదితర గురువులు పాల్గొనగా విద్య నభ్యసించే తరుణంలోని విషయాలను చర్చించుకుని ఆనందపడ్డారు ఈ సందర్భంగా గురువులందరినీ పూర్వ విద్యార్థులు సన్మానించి ఆశీర్వాదాలు తీసుకున్నారు



# ఆసిఫాబాద్‌లో క్రికెట్ పోటీల ముగింపు- బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి

**ఆసిఫాబాద్ టౌన్, జనవరి 18 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ పట్టణంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజయం సాధించిన జట్లకు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి బహుమతులు అందజేశారు. టోర్నమెంట్ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆమె, ఫైనల్ మ్యాచ్‌లో గెలుపొందిన విన్నర్ జట్టుకు, రన్నర్ జట్టుకు ట్రోఫీలు మరియు నగదు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ, యువత క్రీడల వైపు ఆకర్షితులై శారీరక దృఢత్వంతో పాటు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని సూచించారు. క్రీడలు క్రమశిక్షణ, ఐక్యతకు దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అలిబీన్ అహ్మద్, మర్సకోల సరస్వతితో పాటు క్రీడా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# చిమ్మ చీకటిలో(అంధకారం )లో గిరిజన గ్రామం హేటిగుడా...

**పట్టించుకోని అధికారులు, జీపీ పాలక వర్గం**

**చింతలమానేపల్లి:జనవరి 18,(ప్రజాజ్యోతి):** బేజ్జూర్ గ్రామ పంచాయతీ లో ఉన్న హేటిగుడా గ్రామం ఇప్పటివరకు చిమ్మ చీకటిలో ఉంది బేజ్జూర్ గ్రామ పంచాయతీ లో ఉన్న 14 వార్డుల్లో 13 వార్డులకు విధి దీపాలు పెట్టి వెలిగించిన మండల అబివృద్ధి అధికారి, కార్యదర్శి, హేటిగుడా వార్డు నెంబర్ 10 లో ఎందుకు ఇంత చిన్న చూపు చూస్తున్నారో అర్థం కావట్లేదు, మేము బేజ్జూర్ గ్రామ పంచాయితీ లో ఉన్నామా లేక మేము వేరే గ్రామ పంచాయతీ లో ఉన్నామా? లేక మేము గిరిజనులమని, చిన్న చూప ఏమో ఎం అర్థం కావడం లేదనివ్యక్తం చేశారు. రేపు అసిఫాబాద్ జిల్లాలో నిర్వహించిన,గ్రీవిన్స్ కి వెళ్లి కొత్త కలెక్టర్ కి మా సమస్య విన్నవించి తదుపరి నిర్ణయం తీసుకుంటామని ఒక ప్రకటన, లో హెటీగూడ వార్డు సభ్యులు, సడ్మేక రాకేష్, గ్రామపెద్దలు పేర్కొన్నారు.



# అరైవ్ అలైవ్

**రోడ్డు భద్రతే లక్ష్యంగా కొనసాగుతున్న కార్యక్రమం**

**ప్రమాదకర ప్రాంతాల అవగాహన దినం**

**బ్లాక్ స్పాట్స్ ప్రమాద ప్రాంతాల్లో బాధిత కుటుంబాలు, ప్రయాణికులతో సమావేశాలు**

**రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తే ప్రాణాలు సురక్షితం**

**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**


**నిర్మల్, జనవరి 18 ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా కార్యక్రమం నాల్గవ రోజు సందర్భంగా ప్రమాదకర ప్రాంతాల అవగాహన దినం గా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది జిల్లాలోని గుర్తించబడిన ప్రమాదకర రహదారి ప్రాంతాల్లో బాధిత కుటుంబాలు, ప్రయాణికులు, స్థానిక ప్రజలతో సమావేశాలు నిర్వహించి, ప్రమాదాలకు కారణాలు, జాగ్రత్తలు, తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, సీట్‌బెల్ట్ వాడకం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అధిక వేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని ప్రజలకు వివరించారు.



ముఖ్యంగా యువత ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని తెలియజేశారు. బ్లాక్ స్పాట్స్ వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, రోడ్డు మలుపులు, గుంతలు, సిగ్నల్ లేని ప్రాంతాలపై సంబంధిత శాఖలకు సూచనలు పంపడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజల సహకారంతోనే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# యూనివర్సిటీ సాధన కోసం అత్యవసర సమావేశం




**నేరడిగొండ జనవరి 18 (ప్రజా జ్యోతి):** అదిలాబాద్ జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు సాధన లక్ష్యంగా రేపు అనగా 19/ 01/2026 రోజున ఉదయం 11:30 గంటలకు నేరడిగొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ సమీపంలో ముఖ్య సమావేశం నిర్వహించబడుతుంది. ఈ సమావేశంలో యూనివర్సిటీ సాధనకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితి, ముందుకు తీసుకెళ్లాల్సిన ఉద్యమ కార్యాచరణలు, తదుపరి దశలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించబ డుతుంది. ఈ కీలక సమావేశానికి నేరడిగొండ మండల కేంద్రంలోని ప్రతి గ్రామం నుంచి విద్యార్థులు, యువకులు తప్పనిసరిగా హాజరై, యూనివర్సిటీ సాధన ఉద్యమాన్ని బలపర్చాలని కోరడం జరుగుతుంది. యూనివర్సిటీ మన హక్కు–సాధించుకుందాం.

# కోతులు దొరికాయోచ్

**కోతుల పట్టివేత కోసం బోన్ల ఏర్పాటు**



**నిర్మల్, జనవరి 18 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని జామ్ గ్రామంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న కోతులను పట్టుకునేందుకు సర్పంచ్ కరిపె రవళి విలాస్ ఆధ్వర్యంలో బోన్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కరిపె రవళి విలాస్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి కోతుల నుంచి ప్రజలకు రక్షణ కల్పించేందు కోసం ఈ బోన్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బోనులో పడిన కోతులను తీసుకువెళ్లి అడవి ప్రాంతంలో విడిచిపెట్టడం జరుగుతుందని తెలిపారు. తాను సర్పంచ్ గా గెలిచినా నెల రోజుల వ్యవధిలోనే తమ సమస్యను గుర్తించి కోతుల పట్టివేత కోసం సర్పంచ్ కరిపె రవళి విలాస్ తీసుకున్న నిర్ణయం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చెన్న రాజేశ్వర్, బిజెపి మండల ఉపాధ్యక్షులు తిరుమల చారి, బిజెపి నాయకులు ఆడెపు మహేందర్, తుల మహేందర్, దాసరి కృష్ణ, నవీన్, అల్లాడి నర్సయ్య,శ్రీగాదె గోవర్ధన్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.



# నిర్మల్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి



**ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్మల్ ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జనవరి 18 ,( ప్రజాజ్యోతి ):** నిర్మల్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. రేపటి నుంచి 23వ తేదీ వరకు ఐదు రోజులపాటు ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్మల్ ఉత్సవాలను నిర్వహిస్తున్నందున, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదివారం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రధాన వేదిక, సంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనల వేదిక, స్టాల్స్, మరుగుదొడ్లు, సెల్ఫీ పాయింట్స్, పార్కింగ్, చిన్నపిల్లల ఆట విడుపు ప్రదేశం, ఎల్ఈడి తెరలు ఏర్పాటు చేసే ప్రదేశాలను పరిశీలించారు. అధికారులకు ముఖ్యమైన సూచనలు చేశారు. నిర్మల్ ఉత్సవాల కార్యక్రమానికి హాజరయ్యే సందర్శకులకు, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సరిపడినన్ని కుర్చీలు, సరైన మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, త్రాగునీరు, లైటింగ్ వంటి వసతులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వివరించారు. నిర్మల్ జిల్లా చరిత్ర, సంస్కృతిక వారసత్వం ఉట్టిపడేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. ఈ ఏర్పాట్ల పరిశీలనలో ఆర్డీఓ రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, డిప్యూటీ శ్రీకాంత్ రెడ్డి, డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాలు - సైబర్ క్రైం పై - యువతకు అవగాహన

**చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో**

**నేరడిగొండ, జనవరి 18( ప్రజా జ్యోతి):** చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేరడిగొండ మండల కేంద్రంలో మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, యువతలో పెరుగుతున్న దురలవాట్లు, అలాగే సైబర్ క్రైమ్ ముప్పు అంశాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ డా యన్ టి రమణ మాట్లాడుతూ, మత్తు పదార్థాల బారిన పడితే భవిష్యత్తు నాశనం అవుతుందని, కుటుంబాలు విచ్ఛిన్నమవుతాయని, ముఖ్యంగా యువత తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. అలాగే సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పిస్తూ, ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లింక్స్, ఓటిపి షేరింగ్, సోషల్ మీడియా దుర్వినియోగం వంటి వాటి ద్వారా ప్రజలు ఎలా మోసపోతున్నారో వివరించారు. అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లు, లింక్స్‌కు స్పందించవద్దని, ఏవైనా మోసాలు జరిగితే వెంటనే పోలీస్ శాఖను లేదా సైబర్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని సూచించారు. యువతను మత్తు పదార్థాల



నుంచి రక్షించడం, సైబర్ నేరాల నుంచి అప్రమత్తం చేయడం సమాజానికి ఎంతో అవసరమని తెలిపారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలను మండల వ్యాప్తంగా కొనసాగించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం యువతలో మంచి స్పందన పొందింది. సమాజాన్ని మత్తు పదార్థాల నుంచి రక్షించడం, సైబర్ నేరాల నుంచి అప్రమత్తం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నిర్వాహకులు తెలిపారు.

# అరైవ్ అలైవ్ పేరుతో అవగాహన కార్యక్రమాలు

**మోతాదుకు మించి ఆటోలో ప్రయాణిస్తున్న 12 ఆటోలు సీ జ్, ఐదు కేసులు నమోదు**

**వాహన నిబంధనలు పాటించ కుండా ఆటోలలో 10,11 మం దితో ఆటోలో ప్రయాణాలు**

**వాహన నియమ నిబంధనలు పాటించండి, ప్రమాదాలను ఆరికట్టండి, ప్రాణనష్టాన్ని త గ్గించండి అని సూచన**

**టూ టౌన్ పరిధిలో ఆటో డ్రైవ ర్లకు అవగాహన**

**నిబంధన అతిక్రమించిన పలు ఆటోలు సీస్ : టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగ రాజు**





**ఆదిలాబాద్ టౌన్, జనవరి 18,(ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ పట్టణంలోని మ హాలక్ష్మి వాడ, ఇందిరా నగర్, కుర్షిత్ నగర్, నెహ్రూ చౌక్ వద్ద టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరా జు ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భం గా అత్యధిక మొత్తంలో ప్రయా ణికులను ఆటోలో నింపి ఆటో ను నడుపుతున్న 12 ఆటోల ను సీజ్ చేయడం జరిగిందని, వారిపై చట్టప్రకారం చర్యలు తీ సుకోబడతాయని తెలి యజే శారు. పట్టణంలో అత్యధిక మొత్తంలో ఒక ఆటోలో 11 మంది,12 మందితో, వాహనా లను, ఆటోలను నడుపుతూ నిబంధనలను అతి క్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోబడతా యని హెచ్చరించారు. ఇప్పటి వరకు అధిక మొత్తంలో ప్ర యా ణికులతో వాహనాలు న డుపుతున్న ఐదు ఆటోలపై కే సులు నమోదు చేసినట్లు తెలి పారు. ముఖ్యంగా వాహన డ్రై వర్లకు, ఆటో డ్రైవర్లకు, జీప్ డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియ మాలను పాటించాలని తెలిపా రు. రోడ్డు భద్రతా మాసోత్సవా ల సందర్భంగా ప్రమాదాలను అరికట్టడానికి ఈ నెలలోఅరైవ్ అలైవ్ పేరుతో జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు ని ర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా ప్రత్యేక డ్రైవ్ లో నిబంధనల అతిక్రమించిన వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. అ దేవిధంగా మైనర్లకు వాహనా లు ఇవ్వవద్దని, తల్లిదండ్రుల కు సూచించారు.

# విజేతలకు బహుమతుల అందజేత

**-దన్నూరు బి లో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్**

**బోథ్, జనవరి 18 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామంలో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్. విజేతలకు మొదటి బహుమతి 25000 స్పాన్సర్ సామల సంతోష్ అలాగే రెండవ బహుమతి స్పాన్సర్ 15000 వేలుమ రోహిణి వినయ్ రెడ్డి మూడవ బహుమతి 5000 రూపాయలు మేనేజ్మెంట్ ఆదర్శ యూత్ వారి చేతుల మీదుగా అందజేశారు. ముఖ్యంగా ట్రోఫీ స్పాన్సర్ జక్క అభి రెడ్డి ఇచ్చోడ టీం మొదటి బహుమతి నీ గెలుచుకున్నారు. అలాగే రెండవ బహుమతి దన్నూర్ బి మూడో బహుమతి నేరడిగొండ టీం లు అందుకున్నాయి. అలాగే ముఖ్య అతిథులుగా బోథ్ ఎస్సై శ్రీ సాయి, గ్రామ సర్పంచ్ వెల్మ రోహిణి వినయ్ చట్ల ఉమేష్ , గొర్ల రాజు అచ్యుత్ రెడ్డి జక్కాభి రెడ్డి రహీం అబ్బు సమస్త ధనూర్ గ్రామ ప్రజలు యువకులు అందరు కూడా పాల్గొనడం జరిగింది.





# కవ్వాల్ అభయారణ్యం అటవీశాఖ పరిధిలో జంతు గణన, ఎఫ్డిఓ శివకుమార్ వెల్లడి

**ఖానాపూర్ జనవరి 18 (ప్రజా జ్యోతి ) :** తెలంగాణ రాష్ట్ర అటవీ సంరక్షణ శాఖ ఆధ్వర్యంలో జంతు గణన కార్యక్రమాలు ఆరు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు నిర్మల్ జిల్లా ఎఫ్డిఓ శివకుమార్ ఖానాపూర్ లో ఒక ప్రకటనలో తెలిపారు రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు తెలంగాణవ్యాప్తంగా ఏకకాలంలోనే జంతుగణన జరగగా ఈ ప్రాంతంలోని కవ్వాల్ అభయారణ్యం లో కార్యక్రమం ఈనెల 20 నుండి 25 జనవరి వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఇందులో మూడు రోజులపాటు శాఖాహార జంతువుల గణన మరో మూడు రోజులు మాంసాహార జంతువుల గణంకాలు జరిపి రాష్ట్ర అటవీ శాఖ సంరక్షణ అధికారులకు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు ఇందులో 35 మంది వాలంటీర్లు పాల్గొంటారని శివకుమార్ తెలిపారు

# ఎన్టీఆర్ సేవలు మరువలేనివి ఖానాపూర్ లో వర్థంతి

**అభిమాన సంఘ అధ్యక్షులు కొండాజి సాయిప్రసాద్**



**ఖానాపూర్ జనవరి 18 (ప్రజాజ్యోతి) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నవరస నటసార్వభౌమ నటరత్న స్వర్గీయ నందమూరి తారక రామారావు ఎన్టీఆర్ సేవలు మరువలేనివని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎన్టీఆర్ అభిమాన సంఘ అధ్యక్షులు కొండాజి సాయి ప్రసాద్ అన్నారు ఖానాపూర్ పట్టణంలోని విద్యానగర్ లొగల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి 30 వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు ఇందులో బెజ్జారపు సత్యనారాయణ మహమ్మద్ ఆరిఫ్ మహమ్మద్ మంజూరు ఖాన్ఎలగందుల రవితేజ, భాసకిషన్, గోడికే శ్రీనివాస్. తదితరులుపాల్గొన్నారు.

# కురమ సర్పంచ్, ఉపసర్పంచ్ లను సన్మానించిన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ



**సారంగాపూర్, జనవరి 18,ప్రజా జ్యోతి:** హైదరాబాద్ లో జరిగిన నూతనంగా ఎన్నికైనా తెలంగాణ రాష్ట్ర కురమ సర్పంచ్,ఉప సర్పంచ్ లను కురమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏగ్గే మల్లేష్ ,క్యామ మల్లేష్ ఆధ్వర్యంలో సారంగాపూర్ గ్రామ సర్పంచ్ కునేరు భూమన్న నీ హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రజా గాయకురాలు విమలక్క,ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య హైదరాబాద్ జరిగింది నిర్మల్ జిల్లా అధ్యక్షుడు జెట్ల రాజేశ్వర్,సాట్వాజి తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ ఉద్యోగం పేరుతో మోసం

**నకిలీ ట్రావెల్ ఏజెంట్ అరెస్ట్, రిమాండ్**

**రూ.4 లక్షలు మోసం చేసి వసూలు చేసిన నిందితుడు**

**కేసును చేదించిన మావల పోలీసులు**

**నిందితుని వద్దనుండి బాధితుని పాస్ పోర్ట్, నకిలీ వీసాడాక్యుమెంట్స్, సెల్ఫోన్ స్వాధీనం**

**మావల ఎస్ఐ మధు కృష్ణ**



**మావల, జనవరి 18, (ప్రజా జ్యోతి):** మావల పోలీస్ స్టేషన్ పరిధిలో విదేశీ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి ఓ నిరుద్యోగ యువకుడిని రూ.4,00,000/- మోసం చేసిన నకిలీ ట్రావెల్ ఏజెంట్ను మావల పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్ కు తరలించినట్లు ఎస్ ఐ మధుకృష్ణ తెలిపారు. ఫిర్యాదిదారుడు బి.ఎస్. సునీల్ కుమార్, టైలర్స్ కాలనీ, ఆదిలా బాద్ నివాసి. నిందితుడు కొప్పుల రాజు (40), లింగాపూర్ గ్రామం, నిర్మల్ జిల్లా నివాసి, తాను ట్రావెల్ ఏజెంట్నని చెప్పి ఇజ్రాయెల్ దేశంలో "స్టోర్ కీపరు ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి, గత ఏప్రిల్ 2025లో ఫిర్యాదిదారుని వద్ద నుండి రూ.4,00,000/- తీసుకున్నాడు. అందులో రూ.2 లక్షలు డిజిటల్ లావాదేవీ ద్వారా, మరో రూ.2 లక్షలు నగదు రూపంలో తీసుకుని, ఫిర్యాదిదారి అసలు పాస్పోర్టును కూడా స్వాధీనం చేసుకున్నాడు. తరువాత అనుమానం రాకుండా ఉండేందుకు ఇజ్రాయెల్ బదులు ఉజ్బెకి స్తాన్లో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి కాలయాపన చేశాడు. చివరకు ఉద్యోగ వీసా ఇవ్వకుండా ఉజ్బెకిస్తాన్కు సంబంధించిన టూరిజం వీసాను ఇచ్చాడు. డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగిన ఫిర్యాదిదారుని రాజకీయ పలుకుబడి ఉందని బెదిరించాడు.

**పోలీస్ చర్యలు అరెస్ట్:**

ఈ విషయమై ఫిర్యాదిదారు 13 న మావల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, క్రైం నం.28/2026 కింద భారతీయ న్యాయ సంహిత (బిఎన్ ఎస్)లోని సంబంధిత సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, ఎస్ఐ వై. మధు కృష్ణ నేతృత్వంలోని పోలీస్ బృందం ఆదివారం లింగాపూర్ గ్రామం లోని నిందితుడి నివాసంలో కొప్పుల రాజును అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. ఫిర్యాది దారునికి చెందిన అసలు పాస్ పోర్టు, ఉజ్బెకిస్తాన్కు సంబంధించిన నకిలీ / టూరిజం వీసా కాపీ,మోసానికి ఉపయోగించిన రియల్మీ మొబైల్ ఫోన్.

**చట్టపరమైన చర్యలు:**

నిందితుడిపై బిఎన్ ఎస్ సెక్షన్లు 318(4), 338, 336(2), 340(2) కింద కేసు నమోదు చేసి, అతనిని ఆదిలాబాద్ లోని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (పిసిఆర్) కోర్టులో హాజరుపరగా రిమాండ్కు తరలించారు.

**ప్రజలకు సూచన:**

విదేశీ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ హామీలు ఇచ్చే అనధికార ట్రావెల్ ఏజెంట్లను నమ్మవద్దని ఆదిలాబాద్ జిల్లా పోలీసులు ప్రజలకు హెచ్చరిస్తున్నారు. ఉద్యోగాల విషయంలో ప్రభుత్వ వ-వీఆస్త్రతీఖ్వ వంటి అధికారిక పోర్టళ్ల ద్వారా మాత్రమే ఏజెంట్ల వివరాలు ధృవీకరించుకోవాలి. సరైన చట్ట పర మైన పత్రాలు లేకుండా భారీ నగదు చెల్లింపులు చేయకూడదు. ఈ నిందితుడిచేత ఇలాంటి మోసానికి గురైన వారు ఉంటే వెంటనే మావల పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని కోరారు.

# తాంసి బస్టాండ్ వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణం

**పట్టణంలో ట్రాఫిక్ డైవర్షన్**

**ఆదివారం నుండి ట్రాఫిక్ డైవర్షన్ అమలు**

**టూ వీలర్స్, త్రీ వీలర్స్, ఫోర్ వీలర్స్ మహాలక్ష్మి వాడ మీదుగా నెహ్రూ చౌక్, మార్కెట్ యార్డ్ చేరుకోవాలి**

**భారీ వాహనాలు బస్సులు, లారీలు, ట్రక్కులు స్థానిక కలెక్టర్ చౌరస్తా, ఆర్టీవో ఆఫీస్, జైలు మీదుగా తాంసీ ప్రధాన రోడ్డు కు చేరుకోవాలి**

**ఆరు నెలలపాటు ట్రాఫిక్ డైవర్షన్ కొనసాగుతుంది**

**ట్రాఫిక్ సిఐ బి ప్రణయ్ కుమార్**



**ఆదిలాబాద్ టౌన్, జనవరి 18, (ప్రజా జ్యోతి):** పట్టణంలోని తాంసి బస్టాండ్ వద్ద గల రైల్వే అండర్ బ్రిడ్జి పనులు ఆదివారం ప్రారంభమైన సందర్భంగా పట్టణం లోని మహాలక్ష్మి వాడ, నెహ్రూ చౌక్ ప్రజలు అండర్ బ్రిడ్జి నిర్మాణం కొన సాగుతున్న వేళ ట్రాఫిక్ డైవర్షన్ ను పాటించాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి ప్రణయ్ కుమార్ తెలిపారు. ఆదివారం నుండి ట్రాఫిక్ డైవర్షన్ అమలులో ఉంటుందని, ఆరు నెలల పాటుఈ నిర్మాణం కొన సాగుతుండగా ఆంక్షలు అమల్లో ఉంటాయని తెలిపారు. భారీ వాహనాలు అనగా బస్సులు, లారీలు, ట్రక్కులు స్థానిక కలెక్టర్ చౌరస్తా, ఆర్టీవో కార్యాలయం, జైలు రోడ్డు మీదుగా తాంసి ప్రధాన రహదారికి చేరుకోవాలని అదే విధంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు మహాలక్ష్మి వాడ లో గల అండర్ బ్రిడ్జి నుండి అటువైపు దారికి చేరుకోవాలని సూచించారు. అదేవిధంగా తాంసి రహదారి నుండి పట్టణానికి చేరుకునే వాహనాలకు ఇదే నిబంధనలు వర్తిస్తాయని తెలిపారు. ప్రజలందరూ పోలీసులు సూచించిన డైవర్షన్ ను కచ్చితంగా పాటించాలని, రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి సహకరించాలని తెలిపారు.

# క్రికెట్ విజేతలకు ట్రోఫీల అందజేత

**సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్ సింగ్**

**నేరడిగొండ జనవరి 18 ( ప్రజా జ్యోతి):** నేరడిగొండ మండలం అరేపల్లి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా గత వారం రోజుల నుండి జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఫైనల్ మ్యాచ్ నిర్వాహించడం జరిగింది. ఈ ఫైనల్ మ్యాచ్ కు ప్రముఖ సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్ సింగ్, బాక్రె లక్ష్మణ్ లు హాజరై విక్షించడం జరిగింది. అనంతరం విజేత, రెండవ స్థానంలో నిలిచిన జట్లకు ట్రోఫీలు, పతకాలు అందించి అభినందించడం జరిగింది. గ్రామీణ స్థాయి క్రీడలకు తాను ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తానని, క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు పోరాట పటిమ నేర్చుకోవచ్చని, మండలంలో గల యువకులకు ప్రోత్సాహం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ మేనేజ్మెంట్ విక్రమ్, మహేష్, ప్రవీణ్, మాన్ సింగ్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



# సంక్షేమ పథకాలతో పేద ప్రజలలో మార్పు





**ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్**

**భైంసా లో కళ్యాణ లక్ష్మీ ఆర్థిక సహాయం చెక్కులు పంపిణీ**

**భైంసా, జనవరి 18, (ప్రజా జ్యోతి):** ప్రభుత్వములు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల పేద ప్రజలలో పెను మార్పులు కనిపిస్తున్నాయని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. ఆదివారం భైంసా పట్టణంలోనీ భైంసా పట్టణానికి సంబంధించిన ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కల్యాణ లక్ష్మీ,షాది ముబారక్ 177 మంది లబ్ధిదారులకు ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద, మధ్య తరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వారి జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా వివాహ సమయంలో ఎదురయ్యే ఆర్థిక భారాన్ని తగ్గించడమే ఈ పథకాల ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సహాయం అందేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# పలువురు పాత్రికేయులపై కేసు నమోదు

- ప్రభుత్వ ఉద్యోగిని బెదిరించి అక్రమంగా డబ్బులు వసూలు చేసిన ఘటనపై కేసు నమోదు
- 4 గురి అరెస్ట్, ఇద్దరి పరారీ
- బోథ్ సీఐ డి. గురుస్వామి
- బాధితుని బెదిరించి 60వేలు వసూలు చేసిన ఘటనలో ఆరుగురుపై కేసు నమోదు
- మొదట ముగ్గురిపై కేసు నమోదు కాగా, విచారణలో మరో ముగ్గురి హస్తమున్నట్లు తేలింది
- ప్రభుత్వ ఉద్యోగిని బెదిరించి డబ్బులు వసూలు చేసిన కేసులో ఆరుగురు రిపోర్టర్ల పై కేసు నమోదు.

**బోథ్, జనవరి 18 (ప్రజా జ్యోతి):** బోథ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వ ఉద్యోగిని బెదిరించి అక్రమంగా డబ్బులు వసూలు చేసిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు బోథ్ సీఐ డి. గురుస్వామి తెలిపారు. సీఐ వివరాల ప్రకారం, ఫిర్యాదుదారు కులకర్ణి శ్రావణ్ కుమార్ (51), తండ్రి: వినోద్ రావు, వృత్తి: పశు వైద్యాధికారి, నివాసం: టీచర్స్ కాలనీ, ఆదిలాబాద్. 2023 సంవత్సరంలో సోనాలలో విధులు నిర్వహిస్తున్న సమయంలో సహోద్యోగులతో కలిసి ఒక లక్ష రూపాయల చిట్టీ వేసుకున్నారు. చిట్టీ వచ్చిన సందర్భంలో పార్టీ చేసుకోవాలనే ఆచారం మేరకు తేది: 15-07-2023, మధ్యాహ్నం సుమారు 2.30 గంటలకు తన సహోద్యోగులు దశగౌడ్ (రిటైర్డ్ జె.వి.ఓ), ముత్యం రమణ (కౌట-బి) మరియు మహేందర్ జింగిజితో కలిసి పోచెర ఎక్స్ రోడ్ వద్ద ఉన్న బావార్చి దాబాలో పార్టీ చేసుకుంటున్న సమయంలో ఈ ఘటన జరిగింది. అదే సమయంలో గడ్డం అజయ్ రెడ్డి, నివాసం: తేజాపూర్ -మహా న్యూస్ రిపోర్టర్ (తేదీ 17న అరెస్ట్) బద్దం దినేష్ రెడ్డి, నివాసం: ధన్నూర్-బి-అమ్మ న్యూస్ రిపోర్టర్ (ఈరోజు అరెస్ట్) బీమా ప్రవీణ్, నివాసం: కనుగుట్ట గ్రామం-రాజ్ న్యూస్ రిపోర్టర్ లు ఆదివారం అరెస్టు చేసినట్లుగా తెలిపారు. పలువురు పాత్రికేయులు అక్కడికి వచ్చి పార్టీకి సంబంధించిన ఫోటోలు, వీడియోలు తీసి, "మీరు ప్రభుత్వ ఉద్యోగులు, ఇవి మీడియా చానళ్లలో ప్రచురిస్తే మీ పరువు పోతుంది" అంటూ బెదిరించి భయభ్రాంతులకు గురిచేశారు. అనంతరం ముగ్గురికి రూ.20,000/- చొప్పున మొత్తం రూ.60,000/- ఇవ్వాలని డిమాండ్ చేశారు. పదోన్నతులపై ప్రభావం పడుతుందనే భయంతో ఫిర్యాదుదారు తన చిట్టీ డబ్బుల నుండి లిరూ.60,000/-లిను గడ్డం అజయ్ రెడ్డికి ఇచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. డబ్బులు తీసుకున్న అనంతరం వీడియోలు డిలీట్ చేస్తామని చెప్పి, ఈ విషయం బయటకు చెబితే చంపేస్తామని బెదిరించినట్లు తెలిపారు. ఈ ఘటన కారణంగా ఫిర్యాదుదారు మానసిక వేదనకు గురై, అనంతరం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకున్నందున ఆలస్యంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.




**దర్యాప్తులో వెలుగు చూసిన నిజాలు**

దర్యాప్తులో నగదు పంపకం వివరాలు ఈ విధంగా ఉన్నాయని,

1. గడ్డం అజయ్ రెడ్డి (మహా న్యూస్)- రూ.20,000/- (తేదీ 17న అరెస్ట్)
2. బద్దం దినేష్ రెడ్డి (అమ్మ న్యూస్) -రూ.15,000/- (ఈరోజు అరెస్ట్)
3. బీమా ప్రవీణ్ (రాజ్ న్యూస్)-రూ.10,000/- (ఈరోజు అరెస్ట్)
4. -- రూ.5,000/- (పరారీ)
5. మంచికుంట సతీష్ (హన్స్ ఇండియా)-రూ.5,000/- (ఈరోజు అరెస్ట్)
6. రూ.5,000/- (పరారీ)

ఈ కేసులో బెదిరింపులు, అక్రమ డబ్బుల వసూలు, మోసం తదితర సెక్షన్ల కింద కేసు నమోదు చేసి ఒక నిందితుడిని అరెస్ట్ చేయగా, మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. మిగిలిన నగదును పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకొని పంచనామా నిర్వహించినట్లు పేర్కొన్నారు. నిందితులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసిన బోథ్ సీఐ డి. గురుస్వామి స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు గానీ, సాధారణ ప్రజలు గానీ ఇలాంటి బెదిరింపులు, బ్లాక్ మెయిలింగ్ ఘటనలకు గురైతే భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.

## గృహ జ్యోతి పథకం మంత్రి లేఖలను పంపిణీ చేసిన విద్యుత్ శాఖ సిబ్బంది

**ఇచ్చోడ, జనవరి 18, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో స్థానిక సు భాష్ నగర్ లో రాష్ట్ర ఉప ము ఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క మన ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల్లో భాగంగా గృహ జ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్ల వరకు మీ కు టుంబానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. మీరు వాడిన విద్యుత్ బిల్లును ప్రభుత్వం నేరుగా విద్యుత్ సంస్థలకు చెల్లిస్తోంది. ఇప్పుడు విద్యుత్ బిల్లుల కోసం ఖర్చు చేసే డ బ్బును, పిల్లల చదువు, ఆరో గ్యం, కుటుంబ అవసరాలకు ఉపయోగించుకోవచ్చు. మీ కుటుంబంతోపాటు రాష్ట్రం లోఅబ్రీశ్రీ ని 52,82,498 కుటుంబాలు జీరో విద్యుత్ బిల్లుల ద్వారా లబ్ధి పొందుతున్నాయి.. ఈ పథకం ప్రారంభం నుండి నేటి వరకు ప్రజలు చెల్లించాల్సిన సుమారు రూపాయలు - 3,593 కోట్లు ప్రభుత్వం పూర్తి గా భరించి లబ్ధిదారుల పక్షాన విద్యుత్ సంస్థలకు నేరుగా చె ల్లించింది. ఇది ప్రజలపై ఆర్థిక భారం తగ్గించడమే కాకుండా, ప్రజా ప్రభుత్వ సంక్షేమ పాల నకు నిదర్శనం. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజాహిత కా ర్యక్రమాలను కొనసాగిస్తూ రా ష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టు బడి ఉంటుందని,ఈ సంక్రాంతి పండుగను మీరు మీ కుటుంబ సభ్యులు మరింత ఆనందోత్సవాలతో నిర్వహించుకోవాలని...కోరుతూ....మీ భట్టి విక్రమార్క మల్లులి అనే గృహజ్యోతి పథకం సందేశాత్మక లేఖలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల కేంద్రంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో ఏ.ఈ.జాదవ్ రాజు, టౌన్ లైన్మెన్ బోర్ర విజయ్ కుమార్, అసిస్టెంట్ లైన్మెన్లు అజయ్ కుమార్,జూనియర్ లైన్మెన్ విజయ్, సిబ్బంది పాల్గొన్నారు.





## ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సన్మానం

**సారంగాపూర్, జనవరి 18,ప్రజా జ్యోతి:** మండలంలోని కంకెట గ్రామంలో ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గ్రామ యువతి, యువకులకు, తల్లిదండ్రులకు విద్యా రంగం పైన అవగాహన కల్పించారు.అనంతరం సంక్రాతి సందర్భంగా నిర్వహించిన అటలా పోటీలో గెలుపుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఇటీవల ప్రభుత్వ ఉద్యోగలకు ఎంపికైన అభ్యర్థులను, తల్లితండ్రులను, నూతనంగా ఎన్నికైన గ్రామ కార్యవర్గ సభ్యులను సన్మానించారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకు పత్రికలే కీలకం



**బోథ్, జనవరి 18 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండల కేంద్రంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఆదివారం సిఐ డి. గురుస్వామి ప్రజా జ్యోతి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు పత్రికలు పట్టుకొమ్మలని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పాత్రికేయులు కృషి చేయాలని తెలిపారు. సమాజ హితంగా పనిచేసినప్పుడే ప్రజలు హర్షిస్తారని తెలిపారు. పాత్రికేయుల కలం ప్రజల కన్నీటిని తుడిచే విధంగా ఉండాలని సూచించారు. ప్రజల సమస్యలను తీర్చేలా పెన్ను వెన్ను దన్నుగా నిలిచినప్పుడే అర్థం పరమార్థం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీ సాయి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు అండగా ఉంటా

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 18, (ప్రజా జ్యోతి):** క్రీడాకారులకు తన వంతుగా ఎల్లవేళలా అండగా ఉంటాన ని, నైపుణ్యాలను మెరుగు ప రుచుకుంటూ మరింత ముందు కు సాగాలని మాజీమంత్రి, బీ. ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జోగురామన్న ఆకాంక్షించారు. పట్టణంలోని డైట్ మైదానంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెం ట్ ముగింపు కార్యక్రమానికి ఆ యన ముఖ్య అతిథిగా హాజర య్యారు. జోగు ఆశన్న, జోగు భోజమ్మల జ్ఞాపకార్థం నిర్వ హించిన క్రికెట్ టోర్నమెంట్ క్రీ డాభిమానులకు మంచి వినో దాన్ని పంచింది. గత కొన్ని రో జులుగా చేపడుతున్న టోర్న మెంట్ లో చివరి మ్యాచ్ ఫిల్టర్ బెడ్, ఎలెవన్ స్టార్ జట్ల మధ్య జరగగా ఎలెవన్ స్టార్ జట్టు వి జేతగా నిలిచింది. ట్రోఫీ విజేత తో పాటు రన్నరప్ కు అతిథు లు బహుమతులు ప్రదానం చే సి అభినందించారు. క్రీడాభి మానుల చప్పట్లు, కేరింతల నడుమ ఫైనల్ మ్యాచ్ ఆద్యం తం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి జో గురామన్న మాట్లాడుతూ క్రీడా కారుల్లోని నైపుణ్యాలను వెలి కితీసేందుకు ఇటువంటి పోటీ లు ఎంతగానో దోహదం చేస్తా యన్నారు. గెలుపోటములతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూ ర్తిని ప్రదర్శిస్తూ పోటీల్లో పాల్గొ నాలని సూచించారు. ఓడిన వారు మరింత ఆత్మ విశ్వా సం తో ముందడుగు వేయాలన్నా రు. జాతీయ, రాష్ట్ర స్థాయి పో టీల్లోనూ సత్తా చాటుతూ జి ల్లా కీర్తిని ఇనుమడింప చేయా లనీ ఆకాంక్షించారు.

# ప్రభుత్వ ఉద్యోగిని బెదిరించి అక్రమంగా డబ్బులు వసూలు

**బోథ్, జనవరి 18, (ప్రజా జ్యోతి):** బోథ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్ర భుత్వ ఉద్యోగిని బెదిరించి అక్ర మంగా డబ్బులు వసూలు చేసి న ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు బోథ్ సీఐ డి. గురుస్వామి తెలిపారు. సీఐ వెల్లడించిన వివరాల ప్ర కారం, ఫిర్యాదుదారు కులకర్ణి శ్రావణ్ కుమార్ (51), తండ్రి: వినోద్ రావు, వృత్తి: పశు వైద్యాధికారి, నివాసం: టీచర్స్ కాలనీ, ఆదిలాబాద్. గత 2023 సంవత్సరంలో సోనాలలో విధులు నిర్వహిస్తున్న సమయంలో సహెూద్యోగులతో కలి సి ఒక లక్ష రూపాయల చిట్టీ వేసుకున్నారు. చిట్టీ వచ్చిన సందర్భంలో పార్టీ చేసుకోవా లనే ఆచారం మేరకు తేది: 15-07-2023, మధ్యాహ్నం సుమారు 2.30 గంటలకు తన సహెూద్యోగులు దశగౌడ్ (రిటైర్డ్ జె.వి.ఓ), ముత్యం రమణ (కౌట-బి), మహేందర్ జింగిజి తో కలిసి పోచెర ఎక్స్ రోడ్ వద్ద ఉన్న బావార్చి దాబాలో పార్టీ చేసుకుంటున్న సమయంలోఈ ఘటన జరిగింది. అదే సమ యంలోగడ్డం అజయ్ రెడ్డి, ని వాసం తేజాపూర్ -- మహా న్యూస్ రిపోర్టర్ (తేదీ 17న అరెస్ట్ చేశారు.)బద్దం దినేష్ రెడ్డి, నివాసం: ధన్నూర్-బి -- అమ్మ న్యూస్ రిపోర్టర్ ను (ఆదివారం అరెస్ట్ చేశారు)బీమా ప్రవీణ్, నివాసం: కనుగుట్ట గ్రా మం -- రాజ్ న్యూస్ రిపోర్టర్ (ఆదివారం అరెస్ట్ చేశారు)అనే వారు అక్కడికి వచ్చి పార్టీకి సంబంధించిన ఫోటోలు, వీడి యోలు తీసి, “మీరు ప్రభుత్వ ఉద్యోగులు, ఇవి మీడియా చా నళ్లలో ప్రచురిస్తే మీ పరువు పోతుంది” అంటూ బెదిరించి భయభ్రాంతులకు గురిచేశారు. అనంతరం ముగ్గురికి రూ.20, 000/- చొప్పున మొత్తం రూ. 60,000/- ఇవ్వాలని డిమాం డ్ చేశారు. పదోన్నతులపై ప్ర భావం పడుతుందనే భయంతో ఫిర్యాదుదారు తన చిట్టీ డబ్బు ల నుండి రూ.60,000/-లను గడ్డం అజయ్ రెడ్డికి ఇచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. డ బ్బులు తీసుకున్న అనంతరం వీడియోలు డిలీట్ చేస్తామని చెప్పి, ఈ విషయం బయటకు చెబితే చంపేస్తామని బెదిరించినట్లు తెలిపారు. ఈ ఘటన కా రణంగా ఫిర్యాదుదారు మాన సిక వేదనకు గురై, అనంతరం బ్రెయిన్ స్ట్రోక్




రావడంతో చికి త్స పొందుతూ విశ్రాంతి తీసు కున్నందున ఆలస్యంగా ఫిర్యా దు చేసినట్లు తెలిపారు.

## దర్యాప్తులో వెలుగు చూసిన నిజాలు

దర్యాప్తులో నగదు పంపకం వివరాలు ఈ విధంగా ఉన్నాయి.1. గడ్డం అజయ్ రెడ్డి (మ హా న్యూస్) -- రూ.20,000/- (గత 17న అరెస్ట్) 2. బద్దం ది నేష్ రెడ్డి (అమ్మ న్యూస్) -- రూ.15,000/- (ఆదివారం అరె స్ట్)3. బీమా ప్రవీణ్ (రాజ్ న్యూ స్) -- రూ.10,000/- (ఆదివారం అరెస్ట్), 4. ాా4 -- రూ. 5, 000/- (ప్రస్తుతం పరారీ) 5. మంచికుంట సతీష్ (హన్స్ ఇండియా) -- రూ.5,000/- (ఆదివారం అరెస్ట్) 6 రూ.5,000/- (ప్రస్తుతం పరారీ) ఈ కేసులో బెదిరింపులు, అక్ర మ డబ్బుల వసూలు, మోసం తదితర సెక్షన్ల కింద కేసు న మోదు చేసి ఒక నిందితుడిని అరెస్ట్ చేయగా, మిగిలిన నింది తుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలి పా రు. మిగిలిన నగదును పంచు ల సమక్షంలో స్వాధీనం చేసు కొని పంచనామా నిర్వహించిన ట్లు పేర్కొన్నారు.నిందితులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని బోథ్ సీఐ డి. గురుస్వామి స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు గానీ, సాధారణ ప్రజలు గానీ ఎలాంటి బెదిరింపులు, బ్లాక్ మెయి లింగ్ ఘటనలకు గురైతే భయ పడకుండా వెంటనే పోలీసుల ను సంప్రదించాలని సూచించారు.

# వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో ఆదిలాబాద్ లో కాంగ్రెస్ జెండా ఎగరడమే తమ లక్ష్యం

**ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహె ర్ బిన్ హందన్**



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 18, (ప్రజా జ్యోతి) :** వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో ఆదిలాబాద్ మున్సిపల్ కార్యాలయం పై కాంగ్రెస్ జెండా ఎగిరేయడమే తమ లక్ష్యమని తాహేర్ బీన్ హందన్ స్పష్టం చేశారు. ఆదివారంఆదిలాబాద్ జిల్లా డీసీసీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షులు డా నరేష్ జాదవ్ ఆధ్వర్యంలోలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందన్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, టి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌ డ్ ఆదేశాల మేరకు కౌన్సిలర్ టికెట్ కోసం ఆశవహుల అప్లి కేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని, డీసీసీ కార్యాలయంలో ఇప్పటి వరకు 134 పైగా ఆశవహులు కౌన్సిలర్ టికెట్‌ల అవకాశం కోసం దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తు చేసుకోని వారు తిరిగి చేసుకోవాలని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను హైకమాండ్ కు పంపించడం జరుగుతుందని, ఈ దరఖాస్తు లపై హైకమాండ్ సర్వే ఉంటుం దని,ఈ సర్వే ప్రకారం టికెట్ అవకాశాలు ఉంటాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ అభివృద్ధి పై ప్రత్యే క దృష్టి సారించారాని, రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తు న్న అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకా లు, మన ఆయుధం అని, రాబోయే మున్సిపల్ ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలనీ, ఆదిలాబాద్ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగారాలని ఆ యన సూచించారు. ఈ కార్య క్రమంలో ఆయన తో పాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లె పూల నర్సయ్య, మాజీ టీ పీసీ సీ జనరల్ సెక్రటరీ గండ్రత్ సు జాత, మాజీ డీసీసీ అధ్యక్షులు సాజీద్ ఖాన్, మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర జనరల్ సెక్ర టరీ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, ఐఎన్ టి యు సి జిల్లా అధ్యక్షు డు మునిగేలా నర్సింగ్, కాంగ్రెస్ పట్టణధ్యక్షుడు గుడిపెల్లి నగేష్, యూత్ కాంగ్రెస్‌అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ సామ రూపేష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్‌టౌన్ ప్రెసిడెంట్ సుగత్, మావల సర్పంచ్ చంద్రశేఖర్, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి అడేళ్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




# ఇంటర్నేషనల్ ప్లేయర్ మెస్సీని ఆదర్శంగా తీసుకోవాలి

**ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 18, (ప్రజా జ్యోతి):** ఇంటర్నేషనల్ ప్లేయర్ మెస్సిని ఆదర్శంగా తీసుకోవాలని ఖా నాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రి యదర్శిని స్టేడియం లో 11వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు ఆదివారం అట్టహాసంగా ప్రారంభం అ య్యాయి. ఈ కార్యక్రమానికి నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ శాసనసభ్యులు వె డ్మ బొజ్జు పటేల్ ముఖ్య అతి థిగా హాజరై పోటీలను ప్రారం భించారు.ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ “దేశాని కి వెన్నుముక నేటి క్రీడాకారు లు” అన్నారు. క్రీడా రంగంలో అభివృద్ధి సాధించాలంటే క్రీడా స్ఫూర్తి అత్యవసరం, ఓటమికి భయపడకుండా ధైర్యంగా ముందుకు సాగాలని, ఇంటర్నే షనల్ ప్లేయర్ మెస్సి ని ఆద ర్శంగా తీసుకోవాలని క్రీడాకా రులకు సూచించారు. రాష్ట్రం ను స్పోర్ట్స్ వేదికగా చేయడాని కి ఇంటర్నేషనల్ ఫుట్ బాల్ ప్లే యర్ మెస్సితో సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ వేదికగా ఫుట్ బాల్ మ్యాచ్ ఆడారని అన్నా రు. రాష్ట్రంలో క్రీడాకారులకు అవసరమైన మౌలిక వసతులు, శిక్షణ కేంద్రాలు, కోచింగ్ క్యాంపులు ఏర్పాటు చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నే తృత్వంలో ప్రథమ ప్రాధాన్య తనిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం భారీ నిధులు కేటాయించిందని తెలి పారు.టాలెంట్ ఉన్న ప్రతి వి ద్యార్థికి -- గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్నత స్థాయి వేది కలను అందించాలనే దిశగా ప్రభుత్వం ముందుకు సాగు తోందని వెల్లడించారు. “క్రీడల్లో విజయం సాధించాలంటే దృఢ సంకల్పం, శ్రమ, క్రమశిక్షణ అ వసరం. విజయం లభించక పో యినా పాఠం నేర్చుకుని ముం దుకు సాగాలి. మీరు ఆడే ప్రతి మెట్టు, మీరు పెట్టే ప్రతి అడు గు -- రాష్ట్రానికి, దేశానికి గౌర వం తీసుకురావాలి” అని అభి ప్రాయపడ్డారు.ఈ కార్యక్ర మం లో ముఖ్య అతిథిగా ఉర్దూ అ కాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, జిల్లా డీసీసీ అధ్య క్షులు నరేష్ జాదవ్, జిల్లా కలె క్టర్ రాజర్శి షా, జిల్లా అథ్లెటిక్స్ ప్రెసిడెంట్ అడ్డి భోజా రెడ్డి, గ్రంథాలయం చైర్మన్ మల్లెపూల నర్సయ్య, జిల్లా ఓలంపిక్స్ అ ధ్యక్షుడు బాలూరి గోవర్ధన్ రె డ్డి, మాజీ టీపీసీసీ జనరల్ సెక్ర టరీ గండ్రత్ సుజాత, కిసాన్ సె ల్ శ్రీకాంత్ రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా ముఖ్య నాయకులు, కా ర్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.







# కేస్లాపూర్‌లో వైభవంగా ప్రారంభమైన నాగోబా జాతర



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 18, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గ్రామంలో గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీ నాగోబా జాతర, పుష్యమాస అమావాస్య పర్వదినాన్ని పుర స్కరించుకుని ఆదివారం రాత్రి అత్యంత వైభవంగా ప్రారంభ మైంది. మెస్రం వంశీయులు పవిత్ర గంగాజలంతో నాగోబా దేవతకు అభిషేకం చేసి, కొత్త కుండల్లో వండిన నైవేద్యాలను సమర్పించి శాస్త్రోక్తంగా మహా పూజ నిర్వహించారు. అనంత రం జిల్లా కలెక్టర్, పలువురు ప్రజాప్రతినిధులు నాగోబా దేవ తకు హారతి ఇచ్చి జాతరను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ, గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు కేస్లాపూర్ నాగోబా జాతర ప్ర పంచవ్యాప్తంగా గుర్తింపు పొం దిందని అన్నారు. మెస్రం వం శీయులు వందల కిలోమీటర్లు పాదయాత్ర చేసి పవిత్ర గంగా జలంతో నాగోబాను అభిషేకిం చడం వారి అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకా రంతో జాతరను మరింత అభి వృద్ధి చేసేందుకు కృషి చేస్తా మని తెలిపారు. గిరిజన గూ డాల్లోని ప్రతి కుటుంబంపై నా గోబా దేవత ఆశీస్సులు ఉండా లని ఆకాంక్షించారు.ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, నాగోబా జాతర కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాకుండా గిరిజనుల ఆత్మగౌర వానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ నెల 22న జరగనున్న 'దర్బార్ణ కార్యక్రమంలో గిరిజ నుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే లా కృషి చేస్తానని తెలిపారు. పూర్వీకుల నుంచి వస్తున్న సం ప్రదాయాలను భవిష్యత్ తరా లకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మా ట్లాడుతూ, తెలంగాణలో రెం డో అతిపెద్ద జాతరగా పేరు గాంచిన నాగోబా జాతరకు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తారని తెలిపారు. భక్తులకు అవసరమైన అన్ని మౌలిక వ సతులు దేవాలయ పరిసరాల్లో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ రాజార్షి షా మా ట్లాడుతూ, గిరిజనుల ఆచార వ్యవహారాలకు నాగోబా జాత ర ఒక ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, రవాణా, పారిశు ధ్యం, వైద్య శిబిరాల ఏర్పాటు లో ఎలాంటి లోటుపాట్లు లే కుండా చర్యలు తీసుకున్నామ ని తెలిపారు. గత సంవత్సరం దర్బార్‌లో స్వీకరించిన అర్జీల పరిష్కారానికి ఇప్పటికే చర్య లు చేపట్టామని, ఈ నెల 22న నిర్వహించనున్న దర్బార్ కార్య క్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. భక్తు లందరూ ప్రశాంత వాతావర ణంలో జాతరను జరుపుకోఅబశ్రీశ్రీవా లని కోరారు.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, జా తర సందర్భంగా శాంతి భద్రత ల పరిరక్షణ కోసం భారీ బందో బస్తు ఏర్పాటు చేశామని తెలి పారు. సీసీ కెమెరాల నిఘాతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, ప్ర త్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకు న్నామని వివరించారు. అంత కుముందు మెస్రం వంశీయు లు జిల్లా అధికారులు, ప్రజా ప్ర తినిధులను శాలువాలతో స త్కరించి నాగోబా దేవత చిత్ర పటాన్ని అందజేశారు. ఈ కా ర్యక్రమంలో ఐటిడిఏ పీవో యు వరాజ్ మర్మాట్, వివిధ శాఖల అధికారులు, మెస్రం వంశీ యుల పీఠాధిపతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

